ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

బుధవారం 12-08-2026 పేజీలు : 16

## సామాజికవేత్త పొడిశెట్టి నారాయణస్వామి కన్నుమూత

**మంత్రి సీతక్క పరామర్శ.. కుటుంబానికి మనోధైర్యం**

ములుగు, ఆగస్టు 11: ములుగు ప్రాంతానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు పొడిశెట్టి నారాయణస్వామి (95) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి 9 గంటలకు తుదిశ్వాస విడిచారు. మంత్రి సీతక్క పరామర్శలో నారాయణస్వామి గారి మరణవార్త తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 16 పేజీలో...

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**- కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కాటారం డివిజన్ ప్రతినిధి, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) :ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 4 పేజీలో...

## ప్రతిష్టాత్మకంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026

**డిసెంబరులో నిర్వహించేందుకు ఏర్పాట్లు**
**మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోండి**
**క్రీడా స్ఫూర్తిని చాటేలా పోటీలు ఉండాలి**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్ లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఏర్పాట్లు, నిర్వహణపై మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొనే ఈ పోటీలకు సంబంధించి మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. డిసెంబరులో పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్ లోని స్టేడియంలలో ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, క్రీడా పోటీలకు అనుగుణంగా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రారంభోత్సవ, ముగింపు వేడుకలకు సంబంధించిన ముఖ్య అతిథులు, ప్రముఖ క్రీడాకారులు, సినీ ప్రముఖులను కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాలన్నారు. మౌలిక వసతులు, క్రీడల నిర్వహణ, అతిథులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి పని విభజన చేసుకుని బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తెలంగాణకు చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు సభ్యులు, ఒలింపిక్స్ అసోసియేషన్ తో పాటు జాతీయస్థాయి క్రీడా ప్రతినిధులను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో భాగంగా 20 రకాల స్పోర్ట్స్ కు సంబంధించిన పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో... క్రీడా విభాగాల వారీగా పోటీ ప్రదేశాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడా స్ఫూర్తిని చాటేలా నిర్వహణ ఉండాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, శాట్స్ ఎండీ సోనీబాల దేవి పాల్గొన్నారు.

## అటవీ హక్కుల లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి అండ

**- అటవీ హక్కుల చట్టం ప్రయోజనాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఉట్నూర్, ఆగష్టు 11, (విజన్ ఆంధ్ర) : అటవీ హక్కుల పత్రాలు పొందిన గిరిజనులు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.



8 పేజీలో...

## ప్రతిష్టాత్మకంగా సీఎం సభ

**– సభ ఏర్పాట్లపై సచివాలయంలో అధికారులతో సమీక్ష**

సంగారెడ్డి డెస్క్, విజన్ ఆంధ్ర ఆగస్టు11: ఆగస్టు 15న జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలు తెలిపారు. ఈ సభకు లక్ష మంది హాజరుకానున్నారన్నారు. సీఎం సభ ఏర్పాట్లపై సచివాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డిలతో పాటు ఉన్నతాధికారులు సమీక్షలో ఉన్నారు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న కారణంగా మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షకు హాజరుకాలేకపోయారు. సభకు భారీ జన సమీకరణ, వేదిక ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డికి చేరుకుంటారని, సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డి లో ఉంటారని వారు వెల్లడించారు. సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్, జగ్గారెడ్డిలు అధికారులకు సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుంచి నియోజకవర్గానికి ఒకరు



చొప్పున, మొత్తం పది మంది లబ్దిదారులకు సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపైనే స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని మంత్రి తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు మంత్రి ఆదేశించారు. సుమారు లక్ష మందితో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## చేనేత సహకార సంఘ అధ్యక్షురాలికి సన్మానం

నిజామాబాద్ ఆగస్టు 11:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ సోమవారం రోజు సీనియర్ సిటిజన్స్ ఫోరం నిజామాబాద్ లో కార్యవర్గ సభ్యులైన గుజ్జ రాజేశ్వరి కి ఇటీవల జరిగిన చేనేత సహకార అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించడం జరిగింది. సందర్భంగా అధ్యక్షులు కాటిపల్లి నారాయణ రెడ్డి శాలువాతో, కార్యదర్శి డా.వంగ విజయ కుమార్ బొకే సమర్పించి ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు వారిని సీనియర్ సిటిజన్స్ ఫోరంనకు సేవలతో పాటు సహాయ సహకారాలు అందచేయాలని కోరడమైనది. వారు కూడా సమ్రృద్భావంతో సేవలు చేయగలనని విన్నవించారు. ఈ కార్యక్రమంలోకార్యవర్గ సభ్యులైన టి.భూమన్న,నల్లా రాజారెడ్డి, దొంతి లక్ష్మారెడ్డి, కర్ణం వెంకట రెడ్డి. శ్రీరాములు, లింగయ్య, భూమయ్య, రవీంద్రనాథ్, గుజరాతీ రాజేశ్వర్, రంగయ్య, సిద్దిరాములు, సత్యనారాయణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పనకు ఖచ్చితమైన సమాచారం అందించాలి

**- అధికారులకు కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం**

నిజామాబాద్, ఆగస్టు 11 :(విజన్ ఆంధ్ర )జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీ.సీ. హెచ్.బీ) రూపకల్పన కోసం ఖచ్చితత్వంతో కూడిన నాణ్యమైన సమాచారం అందించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో, ఆయా రంగాల ప్రముఖులతో జనగణన--2027కు సంబంధించి జిల్లా స్థాయిలో రూపొందించే హ్యాండ్‌బుక్ కు అందించాల్సిన సమాచారం విషయమై చర్చించి సూచనలు చేశారు. విద్యా, వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, సమాచార వ్యవస్థ, బ్యాంకింగ్, రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, చేతివృత్తులు, కళలు, సాహిత్యం, ప్రముఖ వ్యక్తులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, అటవీ ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు, పరిశ్రమలు, పురావస్తు సంపద తదితర అంశాలకు సంబంధించిన జిల్లా సమాచారాన్ని ఖచ్చితత్వంతో అందించేలా చూడాలన్నారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రాబోయే పది సంవత్సరాల పాటు సమాచార సేకరణ, ప్రణాళికల రూపకల్పనకు ఎంతో ఉపయుక్తమైన గ్రంథంగా నిలుస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సమాచార సేకరణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారం రోజులలో సంబంధిత శాఖలు సమాచారాన్ని సేకరించి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జి సీ.పీ.ఓ కిషన్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ పట్టణం గుండ్ల చెరువు సమీపంలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్ పట్టణ గుండ్ల చెరువు సమీపంలో వన మహోత్సవం లో భాగంగా చెట్లను నాటి న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటండి అని మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రివర్యులు సురేఖ అక్క గారు రాష్ట్ర ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. అందువల్ల యువకులు మహిళలు పెద్ద ఎత్తున ఆర్మూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులతో కలిసి చెట్లు నాటండి పచ్చదనాన్ని పెంపొందించండి అని అన్నారు ఈ సంవత్సరం 16 కోట్ల చెట్లు నాటే విధంగా కార్యచరణ చేస్తూ దాన్ని రక్షించడమే కాకుండా జియో ట్యాగ్ ద్వారా ప్రతి చెట్టుని కూడా రక్షించాలని చెప్పి ఒక సంకల్పం తీసుకోవడం జరిగింది.

అందువల్ల మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యంగా మన ఆర్మూర్ పట్టణంలో ప్రతి ఒక్క కుటుంబం తమ ఇంటి ఆవరణలో చెట్లు నాటే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాల్గొన్న ఆర్మూర్



పట్టణ మున్సిపల్ చైర్మన్ గోనెలహరి రఘు గారు ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ గారు కౌన్సిలర్లు ఆర్మూర్ పట్టణ ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు డిప్యూటీ కమిషనర్‌కు ఆహ్వానం

- జాతీయ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానం
- సమస్యల వలయంలో బాచుపల్లి.. పరిష్కారం చూపాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతి
- ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసిన అసోసియేషన్ ప్రతినిధులు
- సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- ఈ నెల 15న ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- వేడుకల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు



బాచుపల్లి, ఆగస్టు 11: (విజన్ ఆంధ్ర); బాచుపల్లి 2బీహెచ్‌కే ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించాలని కోరుతూ డిప్యూటీ కమిషనర్‌కు అసోసియేషన్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం బాచుపల్లి 2బీహెచ్‌కే ప్రాంతంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

**సమస్యల వలయంలో బాచుపల్లి**

ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అసోసియేషన్ ప్రతినిధులు డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన సదుపాయాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారం చూపాలని అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సమస్యలు దీర్ఘకాలంగా కొనసాగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

**ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు**

మరోవైపు ఈ నెల 15న నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ప్రాంత అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారం అవసరమని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జలసిరి అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- కలెక్టర్ భవేష్ మిశ్రా**

**- హౌసింగ్, వన మహోత్సవం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపుపై అధికారులతో సమీక్ష**

నిజామాబాద్, ఆగస్టు 11 :(విజన్ ఆంధ్ర )భూగర్భ జలాలను పెంపొందించేందుకు, వర్షపు నీటిని నిలువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. ఎల్ నినో వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్న ప్రస్తుత తరుణంలో జలసిరి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విస్తృత స్థాయిలో ఇంకుడు గుంతలు, ఫాంపాండ్స్ తదితర నిర్మాణాలు జరిపించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం జలసిరి, హౌసింగ్, వన మహోత్సవం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ఫాంపాండ్స్, ఇంకుడు గుంతల నిర్మాణాలు జరగని మండలాల ఎంపీడీఓ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చొరవ చూపాలని, క్షేత్రస్థాయిలో రైతులను, ప్రజలను కలిసి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంలో అలసత్వం వహించే వారిని సరెండర్ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం జీతాల కోసం పని చేయకూడదని, ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యతను గుర్తెరిగి అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నైరుతీ రుతుపవనాలు మొట్టమొదటగా ప్రవేశించే కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా సాధారణంతో పోలిస్తే 44 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉందని అన్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి సంరక్షణకు ఉపయుక్తంగా నిలిచే ఫాంపాండ్స్, సోక్ పిట్స్ వంటి వాటిని విరివిగా నిర్మించేలా చూడాలన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోయి నీరు అందించక వృధాగా ఉన్న బోరు బావుల వద్ద వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. తమిళనాడులోని తిరువల్లూరు జిల్లాలో వీటి నిర్మాణాల వల్ల 5 నుండి 10 అడుగుల మేరకు భూగర్భ జలాల వృద్ధి చెందాయని, ఇక్కడ కూడా అలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు చొరవ చూపాలన్నారు.

కాగా, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలు నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటి, వాటిని సంరక్షిన్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాటిన మొక్కలను ఈ నెల 29న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటకుండా తప్పుడు నివేదికలు సమర్పించిన వారి నుండి నిధుల రికవరీ చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిని సమీక్షిస్తూ, సెప్టెంబర్ 15లోపు పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని గడువు విధించారు. జాబ్ కార్డులు కలిగి ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు వీబీజీరాంజీ కింద వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి కేటాయించబడే నిధులు పూర్తిస్థాయిలో వినియోగం అయ్యేలా చొరవ చూపాలన్నారు. గుడిసెలలో నివసిస్తున్న కుటుంబాలకు యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసేందుకు లబ్దిదారుల జాబితా రూపొందించాలని, రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా లబ్దిదారుల జాబితాను తక్షణమే తహసిల్దార్లకు సమర్పించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఫాంపాండ్స్, సోక్ పిట్ల నిర్మాణాలు చేపట్టేలా, ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను, ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్ ఈ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని ఆర్టీసీ మెకానిక్ మృతి



**జీడిమెట్ల బస్‌డిపోలో విషాద ఘటన**
**గ్యారేజీ పిట్‌లో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదం**
**డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని మృతుడి భార్య ఫిర్యాదు**

జీడిమెట్ల, ఆగస్టు 11: (విజన్ ఆంధ్ర) ; జీడిమెట్ల ఆర్టీసీ బస్‌డిపోలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్యారేజీ పిట్‌లో బస్సు మరమ్మతు పనులు నిర్వహిస్తున్న మెకానిక్‌ను అదే బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మండలానికి చెందిన మదన సంతోష్ (40) జీడిమెట్ల బస్‌డిపోలో మెకానిక్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం మొదటి షిఫ్ట్ విధులకు హాజరయ్యారు. సుమారు ఉదయం 6.30 గంటల సమయంలో బస్సు నంబర్ just 09 z 0129కు సంబంధించిన గ్యారేజీ పిట్‌లో సంతోష్ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**వెనుక నుంచి ఢీకొన్న బస్సు**

ఫిర్యాదు ప్రకారం.. సదరు బస్సు డ్రైవర్ శ్రీ కృష్ణారావు (స్టాఫ్ నంబర్ 215563) ఎలాంటి సంకేతాలు ఇవ్వకుండా, భద్రతా నిబంధనలు పాటించకుండా బస్సును ముందుకు నడిపినట్లు ఆరోపించారు. ఈ క్రమంలో బస్సు బంపర్ సంతోష్ తల వెనుక భాగం, ఛాతీకి బలంగా తగిలినట్లు తెలిపారు. తీవ్ర గాయాలు కావడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు.

**భార్యకు సహోద్యోగి సమాచారం**

ప్రమాదం జరిగిన విషయాన్ని సంతోష్‌తో కలిసి పనిచేస్తున్న మెకానిక్ గోపాల్ (స్టాఫ్ నంబర్ 217681) ఫోన్ ద్వారా ఆయన భార్య ధనశ్రీకి సమాచారం అందించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఆమె జీడిమెట్ల బస్‌డిపోకు చేరుకున్నారు. అక్కడ తన భర్త తీవ్ర గాయాలతో మృతిచెంది ఉండటాన్ని చూసినట్లు తెలిపారు.

**కేసు నమోదు.. దర్యాప్తు**

మృతుడి భార్య డి. ధనశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, డ్రైవర్ నిర్లక్ష్యం, డిపోలో భద్రతా చర్యలు పాటించారా? తదితర అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న మెకానిక్ ప్రాణాలు కోల్పోవడంతో సహచర ఉద్యోగుల్లో విషాదం నెలకొంది. డిపోలో పనిచేసే సిబ్బంది భద్రతకు అవసరమైన అన్ని చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో మద్యం రవాణాను అడ్డుకునే దేవరు? పోలీసులా? ఎక్సైజ్ అధికారులా?



భూపాలపల్లి జిల్లా అగస్టు 11( విజన్ ఆంధ్ర ) కాళేశ్వరం బ్రిడ్జి మీదుగా రాష్ట్ర సరిహద్దులు దాటి మద్యం అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అనుమానాస్పద వాహనాల రాకపోకలపై సరైన తనిఖీలు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్ర, చతిస్గడ్ సరిహద్దు ప్రాంతాల్లో సాధారణంగా మద్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుంటారు. అయితే కాళేశ్వరం బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో మద్యం తరలింపు జరుగుతోందన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు మరింత కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పోలీసుల నిఘా ఎక్కడ?...

బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నారా? అక్రమంగా మద్యం తరలించే వాహనాలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.మద్యం అక్రమ రవాణా నిజంగా జరుగుతోందా లేదా అన్నది అధికారులు చేపట్టే తనిఖీలతో తేలాల్సి ఉంది. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ రవాణా ఉన్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులు, వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు

కాళేశ్వరం బ్రిడ్జి రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కీలకమైన రాకపోకల మార్గంగా ఉండటంతో ఇక్కడ ప్రత్యేక నిఘా అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మద్యం అక్రమ రవాణాపై వస్తున్న ఆరోపణలపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు, ఆరోపణల్లో వాస్తవమెంత అనేది అధికారులు స్పష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన గుండ్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులను పరిశీలించిన వినయ్ కుమార్ రెడ్డి...



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువును నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచిన మినీ ట్యాంక్ బండ్ సుందరీకారన పనులను పరిశీలించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా పట్టణ ప్రజలు వచ్చి ఈ యొక్క మినీ ట్యాంక్ బండ్ ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ అదే విధంగా వచ్చే వినాయక నిమజ్జనం కార్యక్రమం కూడా ఉంటుంది దానికి సంబంధించి కూడా ఈ మధ్య జరిగిన పాలకవర్గం మీటింగ్లో సుమారు 18 లక్షల రూపాయలు క్రేన్ కి, విద్యుత్ కనెక్షన్ కి మరియు జనరేటర్‌కి ఇతర సౌకర్యాల కోసం ఆర్డర్ పెట్టడం జరిగింది. వచ్చే వినాయక నిమజ్జనం కన్నా ముందే మన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క గారిని మరియు మంత్రివర్యులు సాంస్కృతక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని తీసుకొని వచ్చి గుండ్ల చేరువు మినీ ట్యాంక్ బాండ్‌ను మరియు ఆర్మూర్ పట్టణ సుందరీకరణలో భాగంగా సెంట్రల్ లైనింగ్‌ను డివైడర్ ను మామిడిపల్లి వరకు పనులు పూర్తి చేశాం కనుక దాన్ని కూడా మంత్రి వర్యులుతో ప్రారంభించు కుందాం అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ లహరి రఘు గారు ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ గారు పట్టణ కౌన్సిలర్లు ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నిఖిల్ అంత్యక్రియల్లో పాల్గొన్న అయ్యప్ప శ్రీనివాస్

ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని దయానంద్ నగర్ కాలనీకి చెందిన లక్కాకుల పోశెట్టి కుమారుడు లక్కాకుల నిఖిల్ అకాల మరణం చెందారు. ఆయన అంత్యక్రియల్లో ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిఖిల్ పాడెను మోసి అంత్యక్రియల్లో పాల్గొని, భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిఖిల్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని విషాదమని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అయ్యప్ప శ్రీనివాస్ వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

- భాజపా జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్.
- నందిగామ మండల పరిధిలోని ప్రతి గ్రామానికి జాతీయ జండాల అందజేత.
- భాజపా మండల అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో కార్యక్రమం

నందిగామ:ఆగస్టు 11(విజన్ ఆంధ్ర న్యూస్) ; ప్రతి ఒక్కరి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని,జాతీయ ఐక్యతను చాటాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ అన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు,ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని, జాతీయ ఐక్యతను చాటాలనే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ హాజరై నందిగామ మండల పరిధిలోని ప్రతి గ్రామా భాజపా నాయకులకు జాతీయ జండాలను అందజేసి ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి జాతీయ గౌరవాన్ని చాటాలని పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దేశ ఐక్యత,దేశ భద్రత, దేశ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రతి భారతీయుడు దేశ ఐక్యత కోసం కృషి చేయాలని,దేశ ఐక్యత బలంగా ఉంటేనే దేశ అభివృద్ధి,భద్రత మరింత పటిష్టంగా ఉంటాయని అన్నారు.అదేవిధంగా ప్రతి కార్యకర్త తమ ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేసి,ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగిరే విదంగా చేసి జాతీయ గౌరవాన్ని,దేశభక్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు మోహన్ సింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు హేమంత్ నాయక్ ఎనికిరాల నరసింహ గౌడ్,మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ గుప్తా,జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు సుధాకరప్ప,సీనియర్ నాయకులు ప్రభాకర్ చారి,మెండే మల్లేశ యాదవ్,వెంకటేష్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,ప్రభాకర్ గౌడ్,రాజశేఖర యాదవ్, బాల్ శెట్టి సురేష్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ప్రమాదం సీలింగ్ పెచ్చులు ఊడిపడి ఏఎస్ఐకి గాయాలు



మహబూబాబాద్ బ్యూరో ఆగష్టు 11(విజన్ ఆంధ్ర ) : మహబూబాబాద్ మరి పెద పోలీస్ స్టేషన్లో ప్రమాదం శిథిలావస్థకు చేరిన భవనంలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్పై శ్రీనివాసరావుపై సీలింగ్ పెచ్చులు ఊడిపడ్డాయి. గాయపడిన ఆయన భుజానికి దెబ్బతగలడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు

## ఝాన్సీ రెడ్డి బాదం తోటను సందర్శించిన నందిని భట్టి విక్రమార్క



మహబూబాబాద్ బ్యూరో ఆగష్టు 11(విజన్ ఆంధ్ర ) తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి శ్రీమతి నందిని భట్టి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి బాదం తోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు నందిని భట్టి గారికి బాదం పంట సాగు, కోత ప్రక్రియ గురించి వివరించారు. బాదం చెట్ల నుంచి పండ్లను సేకరించే విధానం, చెట్లను ప్రత్యేక పద్ధతిలో కదిలించి బాదం పండ్లను కిందకు రాల్చడం, అనంతరం వాటిని సేకరించడం వంటి ప్రక్రియలను వివరంగా చూపించారు. అలాగే కోత అనంతరం బాదం పంటను శుభ్రపరచడం, వేరు చేయడం, ప్రాసెసింగ్ చేయడం వరకు జరిగే పూర్తి ప్రక్రియను కూడా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు నందిని భట్టి గారికి వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, బాదం సాగు ద్వారా వచ్చే అవకాశాలు తదితర అంశాలపై ఇరువురు ఆత్మీయంగా చర్చించుకున్నారు. బాదం సాగు, పంట కోత మరియు ప్రాసెసింగ్ విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవడం పట్ల నందిని భట్టి గారు ఆసక్తి వ్యక్తం చేశారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

- షాపూర్‌నగర్ నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా ఆషాఢ బోనాల వేడుకలు
- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే
- ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ఆకాంక్ష
- కూన శ్రీశైలం గౌడ్‌కు షాపూర్ మార్కెట్ కమిటీ ఘన సత్కారం
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న స్థానిక నేతలు, భక్తులు, ప్రజలు



కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): షాపూర్‌నగర్ వెజిటబుల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ మార్కెట్ సమీపంలోని నల్లపోచమ్మ తల్లి ఆలయంలో ఆషాఢ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నల్లపోచమ్మ తల్లికి కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని సూచించారు. నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం షాపూర్‌నగర్ వెజిటబుల్ మార్కెట్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేత కూన రాఘవేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు గుమ్మడి వెంకటేష్, షేక్ అజ్జు, రవి, నాని, అలాగే జగన్, విజయ్, ప్రభాకర్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**- కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

కాటారం డివిజన్ ప్రతినిధి, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) :ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిషత్ కార్యాలయంలో కాటారం, మహాదేవపూర్, మలహర్రావు, పలిమెలకు సంబంధించిన 240 కళ్యాణ లక్ష్మీ , సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా కల్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కాటారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు మహా ముత్తారం మండలం లో మంత్రి పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ దండు రమేష్, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, ఆయా మండలాల తాసిల్దార్ లు నాగరాజు, రవికుమార్, సత్యనారాయణ ఎంపీడీవోలు అద్దూరి బాబు, సాంబశివరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## బాల్కొండలో జోర్దార్‌గ కొనసాగిన 'హర్ ఘర్ తిరంగా' యాత్ర

బాల్కొండ (నిజామాబాదు జిల్లా)విజన్ ఆంధ్ర ఆగస్ట్ 11: నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న "హర్ ఘర్ తిరంగా అభియాన్--2026" సన్నాహక యాత్ర మంగళ వారం రోజున జోర్దార్ గ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని బాల్కొండ మండల బి. జె. పీ నాయకత్వంలో నిర్వహించారు.'హర్ ఘర్ తిరంగాలి యాత్రలో జిల్లా పరిషద్, శంబావి, వెంకటేశ్వరా, మదర్ థెరిసా,జ్యోతి రావు పూలె, పలు పాఠశాలల జాతీయ జెండాలు పట్టుకొని పలు వీధుల్లో దేశ భక్తి నినాదాలు చేస్తూ ఊరేగించారు. అనంతరం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో మైదానంలో జరిగిన సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ "నేషన్ ఫస్ట్, పర్సన్ లాస్ట్" అనే నినాదంతో మొత్తం భారతదేశ ప్రజలను జాగృత పరిచే నినాదంతో ల'హర్ ఘర్ తిరంగా'లి నినాదాన్ని ఎత్తుకున్న గొప్ప నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహించా మని మల్లికార్జున్ రెడ్డి వివరించారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను



ఎగురవేసి ప్రతి గుండెల్లో దేశభక్తిని చాటలని బాల్కొండ మండల బి. జె. పీ నాయకులు ముప్కాల్ మాజీ సర్పంచ్ ముస్కు భూమేష్ విద్యార్థుల్ని కోరారు.అనంతరం జిల్లా బి. జె. పీ నాయకులు,మాజీ ఎం. పీ. పీ లావణ్య లింగాగౌడ్ హాజరై, హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రాముఖ్యతను వివరించారు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తి మరియు జాతీయ ఐక్యతను చాటాలని లింగా గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్రను విజయ వంతంగా నిర్వహించి నందుకు బాల్కొండ బి. జె. పీ. అధ్యక్షులు అంబటి నవీన్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ.జే.పీ.బాల్కొండ మండల ప్రధాన కార్యదర్శులు సాయికిరణ్, నక్కల గణేష్, బి.జె.పి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోట చిన్నయ్య, బీ.జే.వై.ఎం,కిసాన్ మోర్చా, ఓ.బీ.సీ మోర్చా మండల అధ్యక్షులు సాయికార్తీక్, ఆరెపల్లి నర్సయ్య, కల్లెం సుధాకర్, మండల ఉపాధ్యక్షులు బూసం సత్య నారాయణ, కాలరవి, కార్యదర్శులు కద్దల్ రాజేశ్వర్, ఐరా ప్రవీణ్, భూమేష్, నాయకులు సుంకం శ్రీనివాస్, బి. ఆర్. నర్సింగ్ రావు,ఆరెపల్లి రవిందర్, తోట నవీన్, నాగరాజు,తోట నాగేష్, తోపారం అశోక్, ఉట్నూర్ రాంకిషన్, కన్న రెడ్డి,దుద్దేల దేవేందర్, జక్కం శ్రీకాంత్, దికొండ రాజు, చెల్మెల రమేష్, సోన్న పోశెట్టి, నాసం నరేష్, కాల బాబు, అడ్వాళా గంగాధర్, మద్దుల రమేష్,అగ్గు శ్రీనివాస్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కుని అందజేసిన ఉప్పల వెంకటేష్ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్..




తలకొండపల్లి, ఆగస్టు 11, ( విజన్ ఆంధ్ర ): తలకొండపల్లి మండలం, అంతారం గ్రామానికి చెందిన తిరుమని శ్రీనివాస్ గౌడ్ ప్రమాదవశాత్తు గత రెండు నెలల క్రితం మరణించడం జరిగింది. మృతుడు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ప్రమాద బీమా సంవత్సర ప్రీమియం కట్టినందున శ్రీనివాస్ గౌడ్ ప్రమాదవశాత్తు మరణానికి గాను శ్రీరామ్ నుంచి 35 లక్షల రూపాయల ప్రమాద బీమాను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కుని శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారితో కలసి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ వెంకటేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ కూడా జీవిత బీమా చేసుకోవాలని దానివల్ల అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు బీమా డబ్బులు కుటుంబానికి భరోసానిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## "ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి"

మందమర్రి, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : ఇటీవల పోలీస్ శాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో పట్టణంలోని నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రజా జాగృతి సమితి అధ్యక్షుడు రాజలింగు మోతె కోరారు. మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణికి వినతి పత్రాన్ని అందించారు. పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ వచ్చిన ఈ సమయంలోనే ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా మున్సిపాలిటీ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి,మల్లేష్,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్

జన్నారం, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : చేయూత పింఛన్ దరఖాస్తుల ప్రక్రియను సర్పంచ్ జక్కు సు ష్మ భూమేష్ పరిశీలించారు. ఒంటరి మహిళలకు, వితంతు మహిళలకు, వికలాంగులకు, చేనేత కార్మి కులకు, గీత కార్మికులకు అదేవిధంగా డయాలసిస్, పైలేరియా బాధితులకు రాష్ట్ర సర్కారు చేయూత పింఛన్ అదించాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన దరఖా స్తులలో భాగంగా మంగళవారం రోజున జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన చేయూత పింఛన్ దర ఖాస్తు ప్రక్రియను సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పింఛన్ కోసం వచ్చిన దరఖాస్తులను ఆమె పరిశీలించి, అవసరమైన ధ్రువపత్రాలు, వివరా లను సక్రమంగా నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచిం చారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ మంజూరయ్యేలా ప్రక్రియను వేగ వంతం చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ ఎంతోగానో పేదలకు ఉ



పయోగ కరంగా ఉంటుందని ఆమె అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క రికి ప్రభుత్వం చేయూత పింఛన్ అంది స్తుందని అర్హులైన వారు దర ఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అమెతో పాటు మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉప సర్పంచ్ అప్పల జలపతి, కార్యదర్శి రాహుల్, వార్డు సభ్యులు మోసిన్ షా ఖాన్, అంజి, బిల్ కలెక్టర్ అనిల్, జాజాల శ్రీకాంత్, శంకర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేయాలి

**- మేకగూడా సహకార పరిమితి పాలకవర్గానికి సూచించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- సహకార సంఘం పాలకవర్గానికి సన్మానం**

**- ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు**

నందిగామ:ఆగస్టు 11(విజన్ ఆంధ్ర న్యూస్):రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందజేయాలని మేకగూడా సహకార పరిమితి చైర్మన్ అంబటి ప్రభాకర్,వైఎస్ చైర్మన్ విగ్నేశ్వర్ రెడ్డి,మరియు సహకార పరిమితి పాలకవర్గానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని మేకగూడా సహకార పరిమితి సంఘం చైర్మన్ అంబటి ప్రభాకర్,వైస్ చైర్మన్ విగ్నేశ్వర్ రెడ్డి లు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం

ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై సహకార పరిమితి సంఘం పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పక్షాన ఎల్లప్పుడూ పాలకులు అండగా నిలవాలని నాణ్యమైన ఎరువులు,విత్తనాలు సకాలంలో అందేట్టు చూడాలని సహకార సంఘం పాలకవర్గానికి సూచించారు.రైతులకు అండగా ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్,మాజీ అధ్యక్షుడు జంగ నరసింహ,నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,వార్డుసభ్యులు బండారు రాజు,మేకగూడా సహకార పరిమితి సంఘం డైరెక్టర్ లు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్.ప్రియాంక తల్లిదండ్రులను పరామర్శించిన జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి

అయిజ ఆగస్టు 11( విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని ఏక్లాస్ పురం గ్రామంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో మద్యం మత్తులో కొందరు యువకులు కార్ తో నిర్లక్ష్యంగా ఢీకొట్టడంతో గాయలపాలై వారం రోజులపాటు మృత్యువుతో పోరాడి మరణించిన పీజీ మెడికో విద్యార్థిని డాక్టర్ కనికే ప్రియాంక కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్రరెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ అక్కల రమాదేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డి,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న ,మహిళ మోర్చా భారతి,అయిజ మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ, పట్టణ అధ్యక్షులు తెలుగు నరసింహ ,తదితరులు హాజరయ్యారు.

# చలివాగు నీటిని విడుదల చేయాలి, పంటలను ఆదుకోవాలి

**, రైతులను కాపాడుకోవాలంటూ చెన్నాపూర్ జాతీయ రహదారి పై రైతులతో ధర్నా లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

భూపాలపల్లి జిల్లా అగస్టు 11(విజన్ ఆంధ్ర ) రేగొండ మండలం,చెన్నపూర్ ఇ రోడ్డు జాతీయ రహదారి పై రైతులు చలివాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయాలని చేస్తున్న రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్ని, రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు వారితో పాటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

అనంతరం శాయంపేట మండలం, జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ మరియు పంపుహౌస్ లను సందర్శించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.

చలివాగు ప్రాజెక్ట్ తూములు లేపి నీళ్లు వదిలి, ఆయకట్టు ప్రాంత పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలని చెప్పి, దాదాపుగా మేము 15, 20 రోజుల నుంచి అడుగుతున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదు. చీమ కుట్టినట్టు కూడా అయితలేదు. ఇక్కడి నుంచి మోటార్ల వేసి పైకి నీళ్లు తీసుకుపోతున్నారు, మా పంట పొలాలకు నీళ్లు ఇస్తలేరు కాబట్టి మా రైతులందరూ కూడా ఈరోజు తీవ్రమైనట్టువంటి మనోవేదనలో ఉన్నారు. రైతన్నలు నార్లు పోసి 45 రోజులు అయ్యింది, నార్లు పెరిగి ఉన్నాయి. నీళ్లు ఇస్తే నాటేసుకోవాలి. కానీ ఈ ప్రభుత్వం నీళు ఇవ్వకుండా మీనవేషాలు లేక్కిస్తున్నారు కాబట్టి ఈరోజు చివరిగా ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం కొరకు ఈరోజు రాస్తారోకో చేశాం. ఇది ఇంతటితో ఆగదు. తక్షణమే గనక స్థానిక శాసన సభ్యుడు 24 గంటల లోపు నీళ్లు గనక వదలకపోతే, ఎమ్మెల్యే గ్రామాలకు వస్తే నిలదీస్తాం, ఎక్కడికక్కడ నడవకుండా చేస్తాం అని ఈరోజు రైతులు హెచ్చరిక చేస్తున్నారు కాబట్టి, వాళ్ళ డిమాండ్ ప్రకారం తక్షణమే నీళ్లు ఇయ్యాలి, పంట పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. ఈరోజు ప్రభుత్వం ద్వంద విధానాలు అవలంబిస్తున్నది. స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గానికి వారు అక్కడ రైతులకు అఫీషియల్‌గా పంటలు ఇస్తారు, ఇక్కడనేమో మా రైతుల పంట పొలాలు ఎండగోడుతున్నారు, ఇది ఏం ధర్మం, ఇది ఏమి న్యాయం అని చెప్పి రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,ఖచ్చితంగా 9 పంపులను ఆన్ చేయాలి,9 పంపులు నడిపియ్యాలి,పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలి,అందరికీ నీళ్లు ఇయ్యాలి అని కోరుకుంటున్నాం. మేము రైతులం మా పంట పొలాలు పండాలే,పక్కోలది కూడా పండాలని కోరుకుంట్టాం. కానీ ప్రస్తుతం 5 లేదా 6 పంపులు మాత్రమే నడుస్తున్నాయి, ఎందుకు అంటే రిపేర్ అని ఒకసారి, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లం అని కారణాలు చెప్తున్నారు.

9 పంపులు నడిస్తే నెలకు 6 టీఎంసిల నీళ్లు పంపింగ్ అవుతాయి అంటే 6 నెలలకు 36 టీఎంసిలు నీళ్ళు పంపింగు జరిగితే గనక ఎక్కడ కూడా పంట పొలం ఎండదు, తాగునీటి సమస్య రాదు. కాబట్టి ఇవన్నీ కూడా చేయాలని చెప్పి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. చేయకపోతే ఇయ్యాల ఈ ఒక్క రాస్తారోకో తో ఆగదు. ఈ కార్యక్రమం రేపు ఉంటది, ఎల్లుండి ఉంటది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం దిగి వచ్చే వరకు మా కార్యక్రమం ఉంటది. రైతులను ఏడిపించిన పాలకులు కాలగర్భంలో కలిసిపోయారు. రైతు ఏడిచిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ముందు పడదు. ఇప్పటికే రైతులు ఏడుస్తున్నారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని ఏద్దేవా చేశారు అని చెప్పి రైతులు గగ్గోలు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి నువ్వు ఏదో కొంగ జపం చేసినట్టు, ఇప్పుడు ఏదో వాన కావాలని యాగాలు చేస్తే వానలు పడవు.

గోదావరి పోతుంటే చూస్తున్నావ్, కృష్ణా ప్రవహిస్తుంటే చూస్తున్నావ్, పంట పొలాలు ఎండిపోతుంటే చూస్తున్నావ్. ఇకనైన ఇప్పటికైనా ప్రభుత్వం మరి సరియైనటువంటి విధానాలు అవలంబించి, పంపులు ఆన్ చేయాలి అని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం తగ్గించాలి

- విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి
- యుటిఎఫ్ నాయకుడు అంబటి రాంబాబు

అక్కన్నపేట, ఆగస్టు 11(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై పెరుగుతున్న బోధనేతర పనుల భారాన్ని వెంటనే తగ్గించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ నాయకుడు అంబటి రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, ఇతర ఆన్‌లైన్, డేటా నమోదు, నివేదికల పనులకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు ప్రతిరోజూ అనేక రకాల యాప్‌లు, ఆన్‌లైన్ కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. ఉదయం 9 గంటలలోపు ఙాఙు భీఞా యాప్‌లో ఫేషియల్ అటెండెన్స్ నమోదు, 9.30 గంటలలోపు విద్యార్థుల హాజరు, వీఐవీ యాప్‌లో ఆయా హాజరు నమోదు, గూగుల్ మీటింగ్‌లలో పాల్గొనడం వంటి పనులతో ఉపాధ్యాయుల సమయం గణనీయంగా వెచ్చించాల్సి వస్తోందన్నారు.

అదేవిధంగా కొత్త విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, ఆయా యాప్‌లో శిక్షణలు, పరీక్షలు పూర్తి చేయడం, ఖఙ×ూజుంలో విద్యార్థుల వివరాల పరిశీలన, సవరణలు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై వివిధ శాఖల అధికారులతో సమన్వయం, ఙ×ఖూనూ యాప్‌లో పాఠాలు, పరీక్షలు పూర్తి చేయడం వంటి బాధ్యతలు కూడా ఉపాధ్యాయులపై ఉన్నాయని పేర్కొన్నారు. పేరెంట్స్ మీటింగ్‌ల నిర్వహణ, ఫొటోలు, నివేదికల అప్‌లోడ్, పాఠశాలకు వచ్చిన మెటీరియల్స్ వివరాల నమోదు, వివిధ ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, డేటా అప్‌లోడ్ చేయడం, యోగా డే కార్యక్రమాల వివరాలు నమోదు చేయడం, అత్యవసరమంటూ కోరుతున్న వివిధ రకాల సమాచారాన్ని వాట్సాప్ ద్వారా పంపించడం వంటి పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు బోధన కంటే సెల్‌ఫోన్‌లో యాప్‌లు నిర్వహించడం, డేటా అప్‌లోడ్ చేయడం, నివేదికలు పంపించడానికే ఎక్కువ సమయం కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రభావం తరగతి గది బోధనపై పడుతోందని, విద్యార్థులకు కేటాయించాల్సిన విలువైన సమయం తగ్గిపోతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఎక్కువ సమయం సెల్‌ఫోన్లతోనే గడుపుతున్నట్లు కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అంబటి రాంబాబు తెలిపారు. అయితే దీనికి ఉపాధ్యాయులు బాధ్యులు కాదని, ప్రభుత్వ ఆదేశాలు, అధికారుల సూచనల మేరకే వారు ఈ పనులు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులపై ఉన్న బోధనేతర పనుల భారాన్ని తగ్గించి, అవసరమైన చోట ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులకు బోధనే ప్రధాన బాధ్యతగా ఉండేలా చర్యలు తీసుకుని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే వాతావరణాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. "మా బిడ్డలకు అన్యాయం చేయకండి.. టీచర్లను చదువు చెప్పనివ్వండి. ప్రభుత్వ పాఠశాలల తల్లిదండ్రులుగా మా పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరుతున్నాం" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆయన సమసమాజ స్వాప్నికుడిగా, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పక్షపాతిగా పనిచేస్తున్నారని తెలిపారు.

## నకిలీ లెక్చరర్లపై 'వేటు' షురూ!

36 మంది ఉద్యోగాలకు ఎసరు!

ఫేక్ పీజీ పట్టాలతో కొలువులు.. ఇంటర్ శాఖకు షాక్

డిస్మిస్‌కు ముందు షోకాజ్ నోటీసులు

ఏడు రోజుల్లో వివరణ.. లేకుంటే క్రిమినల్ కేసులే!

అక్కన్నపేట, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : ఫేక్ పీజీ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 36 మంది జూనియర్ లెక్చరర్లపై ఇంటర్ విద్యాశాఖ చర్యలకు సిద్ధమైంది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో అనుమానాస్పద పీజీ పట్టాలు బయటపడటంతో సంబంధిత జూనియర్ లెక్చరర్లకు ఇంటర్మీడియట్ రీజినల్ జాయింట్ డైరెక్టర్లు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఉద్యోగాల నుంచి ఎందుకు తొలగించకూడదో ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

వివరణపై తదుపరి చర్యలు

నోటీసులకు గడువులోగా సమాధానం ఇవ్వకపోయినా, ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోయినా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

600 మంది సర్టిఫికెట్లపై జల్లెడ

2014 కంటే ముందు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న సుమారు 3,300 మందిని 2023లో రెగ్యులరైజ్ చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా రెండో దశ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టారు. ఇతర రాష్ట్రాల్లోని సుమారు 16 విశ్వవిద్యాలయాల్లో చదివినట్లు పేర్కొన్న దాదాపు 600 మంది విద్యార్హతల ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించారు. ఇందులో రెగ్యులర్, డిస్టెన్స్ మోడ్‌లో చదివిన వారి సర్టిఫికెట్లు కూడా ఉన్నాయి.

36 మందిపై అనుమానాలు.. మరో 100 మంది 'నాట్ ఫౌండ్'

సంబంధిత విశ్వవిద్యాలయాలకు సర్టిఫికెట్ల వివరాలు పంపి వెరిఫికేషన్ చేపట్టగా తొలిదశలో 36 మంది సర్టిఫికెట్లపై అనుమానాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. మరో వంద మంది వివరాలు ఇప్పటివరకు సంబంధిత వర్సిటీల నుంచి లభించకపోవడంతో 'నాట్ ఫౌండ్' కింద నమోదు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. తదుపరి పరిశీలన అనంతరం వారికి కూడా నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది.

బిహార్.. యూపీ.. జార్ఖండ్ వర్సిటీల పేర్లతో!

లలిత్ నారాయణ్ మిథిలా యూనివర్సిటీ, మగధ యూనివర్సిటీ, రాంచీ యూనివర్సిటీ, అలహాబాద్ యూనివర్సిటీ తదితర వర్సిటీల పేర్లతో పీజీ పట్టాలు సమర్పించిన కొందరి సర్టిఫికెట్లపై అనుమానాలు వ్యక్తమైనట్లు సమాచారం.

అర్హులకు న్యాయం చేయాలి

నకిలీ ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త శ్రీనివాస్ రెడ్డి కోరారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను పూర్తిస్థాయిలో నిర్వహించి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత ఉన్న అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు.

ఈ వెర్షన్‌లో "నకిలీ లెక్చరర్లపై 'వేటు' షురూ!" అనే హెడ్డింగ్‌ను ప్రధానంగా, నాలుగు సబ్‌హెడ్డింగ్స్‌ను మొదటి చూపులోనే వార్త సారాంశం అర్థమయ్యేలా రూపొందించాను.

## ఉచిత పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు !

– "చేతిలో ఐఫోన్.. పల్సర్ బైక్‌పై వచ్చి రేషన్ బియ్యం!"

"కూర్చుంటే డబ్బులు.. నిలబడితే డబ్బులు.. పని చేయాల్సిన అవసరం ఏముంది?"

ఉచితాల భారంతో రాష్ట్ర భవిష్యత్తు ఏమిటి?

రైతులకు కూలీలు దొరకని పరిస్థితిపై హైకోర్టు ఆందోళన

అక్కన్నపేట ఆగస్టు 11 విజన్ ఆంధ్ర : సామాజిక కార్యకర్త ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలపై హైకోర్టులో తీవ్ర చర్చ జరిగినట్లు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ప్రజలకు అవసరమైన సంక్షేమం అందించడంతో పాటు, ప్రభుత్వ ఖజానాపై పడుతున్న ఆర్థిక భారాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

"చేతిలో ఐఫోన్ పట్టుకుని, పల్సర్ బైక్‌పై వచ్చి రేషన్ బియ్యం తీసుకెళ్తున్నారు. కూర్చుంటే డబ్బులు.. నిలబడితే డబ్బులు.. ఇక ప్రజలకు పనిచేయాల్సిన అవసరం ఏముంది?" అనే వ్యాఖ్యలు న్యాయస్థానంలో ప్రస్తావనకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

కోటి కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులా?

అర్హత ఉన్న పేదలకు ప్రభుత్వ సహాయం అందించడంలో ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే నిజమైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించాల్సిన అవసరం ఉందనే చర్చ కొనసాగుతోంది. కోటి కుటుంబాలకు పైగా తెల్ల రేషన్ కార్డులు ఉండటం, అర్హత––అనర్హతలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందా అనే అంశం కూడా చర్చకు వస్తోంది.

రైతులకు కూలీలు దొరకని దుస్థితి

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు స్థానికంగా కూలీలు లభించకపోవడంతో బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వలస కూలీలను తీసుకొచ్చి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. సంక్షేమ పథకాలు ఉపాధిని ప్రోత్సహించే విధంగా ఉండాలా? లేక పని చేయకుండానే ఆదాయం వచ్చే విధంగా ఉండాలా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రూ.89 వేల కోట్ల భారం?

ప్రభుత్వాలు వివిధ ఉచిత, సంక్షేమ పథకాల కోసం భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నాయనే చర్చ జరుగుతోంది. రూ.89 వేల కోట్ల వరకు ఉచిత పథకాలకు ఖర్చవుతోందనే లెక్కలు ప్రస్తావనకు వస్తున్నాయి. ఇప్పటికే అప్పుల భారాన్ని మోస్తున్న రాష్ట్రాలపై ఇలాంటి వ్యయాలు భవిష్యత్తులో ఎలాంటి ప్రభావం చూపుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

సంక్షేమం అవసరమే.. కానీ లక్ష్యం తప్పకూడదు

పేదలు, నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు, రైతులు వంటి అర్హులైన వర్గాలకు ప్రభుత్వ సహాయం అందించడం సంక్షేమ ప్రభుత్వ బాధ్యతే. అయితే నిజమైన లబ్ధిదారులను గుర్తించి, అవసరమైన వారికి మాత్రమే ప్రయోజనం చేరేలా పథకాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ ఖజానాపై భారం పెంచుతూ భవిష్యత్ తరాలపై అప్పుల భారాన్ని మోపకుండా, సంక్షేమంతో పాటు ఉపాధి, ఉత్పాదకత, ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం ఇవ్వాలన్న చర్చకు ఈ వ్యాఖ్యలు దారితీశాయి.

## మాట ఇచ్చారు....విద్యార్థులతో మమేకమయ్యారు

వనపర్తి బ్యూరో ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): విద్యార్థులలో ఒత్తిడి తగ్గించి విద్యపట్ల ఇష్టం పెంచాలనీ,

విద్యార్థులకు భోజనం వడ్డించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి "సర్"కార్యక్రమములో భాగంగా వనపర్తి మండలములోని అంజనగిరి గ్రామంలో కాసేపు ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించి పరిశుభ్రత,మంచినీరు,ఆహార నాణ్యత వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.

నిరంజన్ రెడ్డి తాను స్వయంగా భోజనం తయారు చేయించి ఏర్పాటు చేస్తాన్నన్న హామీ మేరకు విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అధికారులు విద్యతో పాటు క్రమశిక్షణ, సమాజములోని పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు.

ప్రజా ప్రతినిధులు ప్రభుత్వపరంగా నిర్వహించే విద్యా సంస్థలలో పర్యటనలు చేస్తూ విద్యావసతులు,మౌలికవసతుల,ఆహార నాణ్యతపై శ్రద్ధ పెట్టి మెరుగుపరచాలని తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి సమాజములో బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని అన్నారు.విద్యార్థులను ఆహ్లాదపరిచిన గౌరవ నిరంజన్ రెడ్డి.భోజనం అనంతరం విద్యార్థిని, విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి మనకు ఆహారాన్ని అందించే రైతు, రైతుకూలీల విశిష్టత తెలిపి తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయులను రైతులను గౌరవించాలని ఉద్బోధించారు.

చాక్లెట్స్,అరటి పండ్లు ఇచ్చి ముచ్చటించారు.

నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల.అశోక్,కె.మాణిక్యం, సర్పంచ్ నేనావత్.శాంతమ్మ దేవకుమార్,రఘువర్ధన్ రెడ్డి,ధర్మా నాయక్,రవిప్రకాష్ రెడ్డి,మాధవ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నరేష్,చిట్యాల.రాము,ఉపసర్పంచ్ రాజు, ధర్మేందర్,యాదగిరి,వాసు,తిరుపతయ్య,స్వామి తదితరులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



### 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 11 : పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో "సఫాయి అప్నా భీమారీ భగావో" (సాబ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరై కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పాత టైర్లు, కుండలు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులను తరచుగా పరిశుభ్రంగా కడుక్కోవాలని, డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు బురుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, గడిపే సంపత్, సావుల మంజుల, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్, శోభన్ బాబు, ప్రజాప్రతినిధులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవికుమార్, జవాన్ ప్రభాకర్, శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**సీపీ రమేష్ రెడ్డిని కలిసిన గోపాల్ చౌదరి**

**కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 12: సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి ని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు.**

# మోడీ పాలన తీరుపై ప్రజా యుద్ధం చేద్దాం.

జాగీర్ సత్యనారాయణ సిపిఐ నియోజకవర్గ కన్వీనర్.

సిపిఐ ముగింపు బహిరంగ సభకు తరలిరండి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పిలుపు.



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 11 : బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి డిజిల్ పెట్రోల్, వంట గ్యాస్ సిలిండర్ల ధరలు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచి దేశ ప్రజలపై పెనుభారం మోపుతుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంగళవారం రోజున మండలంలోని మహ్మదాపూర్, నాగారం, జిల్లెలగడ్డ, మీర్జాపూర్, హుస్నాబాద్ పట్టణం, పందిల్ల, కుచనపల్లి, పోట్లపల్లి, దేవేంద్ర నగర్ గ్రామాల్లో సిపిఐ జాత కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.

సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మోడి నియంతృత్వ పోకడలపై ప్రజా యుద్ధానికి సిద్ధం కావాలని జాగీర్ సత్యనారాయణ అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి జరుగుతున్న సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ ఆగస్టు 13న హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు హాజరౌతున్నారని సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మెగిలయ్య, నాగారం కార్యదర్శి ఇజ్జగిరి కిష్టయ్య, మిర్జాపూర్ కార్యదర్శి గుడిపెల్లి రమేష్, పందిల్ల కార్యదర్శి పుదరి రఘుపతి, పోట్లపల్లి కార్యదర్శి మౌటం బాలయ్య, దేవేంద్ర నగర్ కార్యదర్శి నీలం పాపిరెడ్డి, కుచనపల్లి కార్యదర్శి చెప్యాల సమ్మయ్య,
సిపిఐ మండల నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల సుధాకర్, దుద్దేడ రాజయ్య,
పిట్టల బాలయ్య, పిట్టల స్వామి, మహిళా సమాఖ్య నాయకురాల్లు పెద్ది నిర్మల, దొంతరవేని రాజవ్వ, రాయిల్ల శోభ, ప్రజా కళాకారులు బొనగిరి శ్రీకాంత్, గొల్లపల్లి వినోద్, పొన్నాల అశోక్ పాడిన ప్రజా చైతన్య గీతాలు జనాన్ని ఎంతగానో అకర్షించాయి.

# నకిలీలు అమ్మితే కఠిన చర్యలు



చిన్నంబావి, ఆగస్టు 11:(విజన్ ఆంధ్ర) : విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువకు విక్రయించినా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా డీలర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) డాకేశ్వర్ గౌడ్ హెచ్చరించారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమరూర్ గ్రామ రైతు వేదికలో మంగళవారం వ్యాపారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీడ్ యాక్ట్ 1966, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్ యాక్ట్ 1968 నిబంధనలను ప్రతీ డీలర్ కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిసులు సరిగా నిర్వహించడంతో పాటు రోజువారీ స్టాక్, ధరల పట్టికలను వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. రైతులకు వారు కొనుగోలు చేసిన సరుకులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, యూరియా, డీఏపీలతో అనవసర లింక్ ఉత్పత్తులు అంటగట్టవద్దని ఆదేశించారు. కాలం చెల్లిన, నిషేధిత పురుగుమందులు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరిస్తూ సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈఓలు, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

# సూరారం సమస్యలపై కమిషనర్ దృష్టి 'వన్ డే--వన్ వార్డ్'లో క్షేత్రస్థాయి పరిశీలన

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): ప్రజల వద్దకే వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన 'వన్ డే--వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఐఏఎస్ మంగళవారం సూరారం వార్డులో పర్యటించారు. కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్‌తో కలిసి గాజులరామారం సర్కిల్--57 పరిధిలోని సూరారం వార్డు (293)లో పలు ప్రాంతాలను పరిశీలించారు.

ఆర్‌డబ్ల్యూఏలతో ముఖాముఖి

సూరారం అంబేద్కర్ భవన్‌లో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల (ఆర్‌డబ్ల్యూఏ) ప్రతినిధులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాలు, పార్కుల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను వివరించారు.

రోడ్లు.. ఫుట్‌పాత్‌లకు ప్రాధాన్యం

సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు. ప్రజల రాకపోకలకు అనువుగా ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేయడంతో పాటు పార్కులను ఆధునీకరించాలని విజ్ఞప్తి చేశారు. వీధిదీపాల మరమ్మతులతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు.

వర్షపు నీటి సమస్యకు పరిష్కారం

**-ప్రజా సమస్యలపై ఆర్‌డబ్ల్యూఏలతో కమిషనర్ ప్రత్యేక సమావేశం**

**-సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం**

**-ఫుట్‌పాత్‌లు, పార్కుల ఆధునీకరణకు చర్యలు**

**- వీధిదీపాల మరమ్మతులు.. కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు**

**-స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణంపై దృష్టి**

**- ఆక్రమణల తొలగింపు.. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు**

వర్షాకాలంలో కాలనీల్లో నీరు నిలిచిపోకుండా స్టార్మ్ వాటర్ డ్రైన్లను నిర్మించి, ఇప్పటికే ఉన్న కాలువలను మెరుగుపరచాలని స్థానికులు కోరారు. పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని, కాలనీల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

దోమలపై దృష్టి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నియంత్రణకు ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లను క్రమం తప్పకుండా నిర్వహించాలని స్థానికులు కోరారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఆక్రమణలపై చర్యలు కోరిన స్థానికులు

భవన నిర్మాణ అనుమతులు, ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను కూడా స్థానికులు కమిషనర్ దృష్టికి




తీసుకువచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలు, ఆక్రమణలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

త్వరిత పరిష్కారానికి హామీ

స్థానికులు సమర్పించిన వినతులను కమిషనర్ డాక్టర్ జి. సృజన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, అవసరమైన చోట త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్ రాములు, ఏఎంసీ ప్రమీల, డిప్యూటీ ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం)



# విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూస్, బెల్టుల పంపిణీ

పరిగి, ఆగస్టు(విజన్ ఆంధ్ర ): దోమ మండలం ఖమ్మం నాచారం ఎంపీపీఎస్ పాఠశాలలో క్రీడా దుస్తులు, షూస్, బెల్టులు, పాఠశాల ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, పాఠశాల పట్ల ఆత్మవిశ్వాసం పెంచేందుకు ప్రభుత్వం విద్యార్థులకు షూస్, బెల్టులు, యూనిఫార్మ్‌లు అందించడం ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మిహిరాచారి, సిఆర్పి రఘు సింగ్, అంగన్వాడీ టీచర్, ఆయా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేత



కుల్కచర్ల, ఆగస్టు, 11(విజన్ ఆంధ్ర): ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు వంటి సామాగ్రిని అందించినట్లు ముజాహిద్ పూర్ సర్పంచి చంద్రభూపాల్ రావు తెలిపారు. ముజాహిద్ పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవర ణలో ఈ సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లా డుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నా రు. నేడు ఎక్కడ చూసినా ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నీలాంబిక, ప్రధానోపాధ్యాయుడు సతీష్, ఉపాధ్యాయులు రాఘవేందర్ రెడ్డి, శేఖర్, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ భాస్కర్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు

**- తెలంగాణ ఉపాధి పోర్టల్‌లో తప్పనిసరి నమోదు**

**మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఉపాధి అధికారి సూచన**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11: (విజన్ ఆంధ్ర); పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న మెడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేసేందుకు జిల్లా ఉపాధి శాఖ చర్యలు చేపడుతోంది. జిల్లాలో అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు, లాజిస్టిక్స్, ఇతర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉ న్న నేపథ్యంలో అర్హత కలిగిన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.

**ఉపాధి పోర్టల్‌లో నమోదు తప్పనిసరి**

జిల్లాలోని నిరుద్యోగ యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలు, ఇతర వివరాలను తెలంగాణ ఉపాధి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఉపాధి అవకాశాలకు సంబంధించిన సమాచారం యువతకు చేరడంతో పాటు, అర్హులైన అభ్యర్థులను ఉ ద్యోగ అవకాశాలతో అనుసంధానం చేసేందుకు ఈ నమోదు ఉ పయోగపడుతుందని తెలిపారు.

**జాబ్ మేళాలకు ప్రాధాన్యం**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా సంస్థల్లోని ఖాళీలకు అనుగుణంగా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.

**యువతకు చేరువగా ఉపాధి సేవలు**

ఉపాధి కార్యాలయ సేవలను మరింత విస్తృతంగా యువతకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. జిల్లాలో నిర్వహించే వివిధ ఉద్యోగ మేళాలు, నియామక ప్రక్రియల వివరాలను నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

**విద్యార్హతల ఆధారంగా అవకాశాలు**

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగాలకు అనుగుణంగా యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇలా నమోదు చేసుకోవచ్చు

నిరుద్యోగ యువత www.employment.telangana.gov.in వెబ్‌సైట్‌లో జీశీఎ ాఎవఎవశీం ాశీక్ష్రఱఅ ద్వారా క్లిక్ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. పోర్టల్‌లో నమోదు అనంతరం అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలు, ఉ ద్యోగ మేళాల సమాచారాన్ని పరిశీలిస్తూ అర్హతకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకౌంటింగ్ పై మూడు రోజుల కార్యశాల

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ద్వారా అకౌంటింగ్ పై మూడు రోజుల కార్యశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి లేని చదువు నిరర్థకమని ఆచార్య పి.సతీష్ కుమార్, రిజిస్ట్రర్, శాతవాహన విశ్వవిద్యాలయం తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ నందు నేటి నుండి మూడు రోజులపాటు ట్యాలీ ఈఆర్పి సాఫ్ట్ వేర్ ద్వారా ఖాతాల గణన అకౌంటింగ్ మరియు నిర్వహణ అనే అంశంపై కార్యశాల నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి సతీష్ కుమార్ తన ప్రారంభోపన్యాసంలో సాంకేతిక నైపుణ్యాల ఆవశ్యకతను మరియు ప్రాధాన్యతను వివరించారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో నిరంతరం వస్తున్న మార్పులను గమనించాలని, దానికి అనుగుణంగా సామర్థ్యాలను పెంచు కోవాలని తెలిపారు. దార్శనికత, స్పష్టత లేని చదువుతో.పోటీ ప్రపంచంలో మన లేరని విద్యార్థులకు హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యా అనేది నిరంతర అభ్యసనమని, ప్రతి మనిషి నిత్య విద్యార్థి అని తెలిపారు. ఆన్లైన్ చెల్లింపులు మరియు అంతర్జాల సేవల వలన వాణిజ్య శాస్త్ర




పరిధి బాగా పెరిగిందని తెలుపుతూ, ట్యాలీ సాఫ్ట్వేర్ ద్వారా ఖాతాల నిర్వహణ సులభతరం అవుతుందని వివరించారు. రిసోర్స్ పర్సన్ డా.డి.హరికాంత్ డిజిటల్ విప్లవం వల్ల లావాదేవీలన్నీ కూడా ఆన్లైన్ చెల్లింపుల ద్వారానే జరుగుతున్నాయని , ఖాతాలు, జిఎస్టీ మరియు వ్యాపార కార్యకలాపాల నిర్వహణ కోసం విద్యార్థులు ట్యాలీ సాఫ్ట్వేర్ ను తప్పనిసరిగా నేర్చుకొనవలసి ఉంటుందన్నారు. వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తేదీ 11 నుండి 13 వరకు జరిగే మూడు రోజుల కార్యశాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను పెంచుకోవాలని కార్యశాల కన్వీనర్ డా.వి.చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీ హక్కుల లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి అండ

**- అటవీ హక్కుల చట్టం ప్రయోజనాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఉట్నూర్, ఆగష్టు 11, (విజన్ ఆంధ్ర) : అటవీ హక్కుల పత్రాలు పొందిన గిరిజనులు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం ఉట్నూరులోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ భవనంలో దొంగచింత, బీర్సాయిపేట్ గ్రామ పంచాయతీల పరిధిలో "షెడ్యూల్డ్ తెగలు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం--2006 అమలుపై పైలట్ సామాజిక తనిఖీ -- ప్రజా వేదిక" కార్యక్రమం నిర్వహించారు. సీఏజీ, క్రిస్ప్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు గిరిజన రైతులు తమ సమస్యలు, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల అమలుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ హక్కుల పత్రాలు పొందిన రైతులకు పంట రుణాలు, రైతు భరోసా, వ్యవసాయ రాయితీలు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు వాస్తవంగా అందుతున్నాయా లేదా అనే అంశాలను ఈ సామాజిక తనిఖీ ద్వారా సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. పట్టాదారులు మరణించిన సందర్భాల్లో వారి వారసుల పేర్లకు అటవీ హక్కుల పత్రాలు బదిలీ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. అర్హులైన వారసులు ఐటీడీఏ లేదా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టా ఉన్నా లేకపోయినా అటవీ భూముల్లో సాగు చేస్తున్న అర్హులైన రైతులకు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువులు, విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా మార్కెట్‌లో తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకునేలా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కోర్ ఏరియాలో ఇప్పటికే తవ్విన బోరు బావులను వినియోగంలోకి తీసుకురావడానికి సోలార్ ప్యానెల్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు కల్పించే విషయంలో అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేస్తామని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద వెంటనే దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పెన్షన్ పథకాల ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ మాట్లాడుతూ, అడవుల్లో తరతరాలుగా నివసిస్తున్న గిరిజనులు, ఉద్దేశంతోనే అటవీ హక్కుల గుర్తింపు చట్టం--2006 అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సాగు హక్కులు, నివాస హక్కులు, సామూహిక అటవీ హక్కులు, అటవీ వనరుల వినియోగ హక్కులు వంటి నాలుగు ప్రధాన హక్కులు లబ్ధిదారులకు కల్పించబడుతున్నాయని వివరించారు. చట్టం అమలు ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు నెరవేరుతున్నా యో స్వతంత్రంగా అంచనా వేయడానికే క్రిస్ప్ సోషల్ ఆడిట్ బృందం ఈ సామాజిక తనిఖీ నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగాధర్, ఉట్నూర్ ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎల్డీఎం ఉత్పల్ కుమార్, ఏపీవోలు వసంత్ రావు, భాస్కర్, కిసాన్ గిరిజనమిత్ర కోఆర్డినేటర్ హర్ష, అటవీ, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, క్రిస్ప్, కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో మున్సిపల్ అధికారుల పర్యటన



**- సమస్యలను పరిష్కరించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తాం: కమిషనర్ మల్లేష్**

పరిగి, ఆగస్టు11(విజన్ ఆంధ్ర) : పరిగి మున్సిపాలిటీ 17వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్, మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్‌లు వార్డు కౌన్సిలర్ బాదం అఖిల శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాలను పరిశీలించి ప్రజలను నేరుగా కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని కమిషనర్ మల్లేష్ తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఇంద్రనగర్ కాలనీలో నీటి నల్లాలు సక్రమంగా రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కౌన్సిలర్ బాదం అఖిల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇన్‌చార్జి, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మీర్జా మినహాజ్, యువ నాయకులు నరసింహ జల్సా, అబ్దుల్ అజీజ్, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్మూర్ పివిఆర్ భవన్‌లో వినయ్ రెడ్డిని కలిసి జండా ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణ పివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని గారిని మర్యాద పూర్వకంగా కలిసిన నిజామాబాద్ రీజియన్ ఎస్ డబ్ల్యు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాస్ గారు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ రావు గారు కోశాధికారి కొండూరు మనోహర్ ఆర్మూర్ డిపో సెక్రెటరీ రమణయ్య గారు మరియు ఆర్మూర్ డిపో అధ్యక్షులు కే ఆనంద్ మాట్లాడుతూ ఈ సందర్భంగా రేపు ఆర్మూర్ డిపో వద్ద ఎస్ డబ్ల్యు ఐ ఎన్ టి యు సి జండా ఆవిష్కరణ కార్యక్రమానికి వినయ్ కుమార్ రెడ్డి గారిని మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ లను ఆహ్వానించడం జరిగింది అని ఆయన తెలిపారు..

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా

**కేజీబీవీలో 14 మంది బాలికలకు వ్యాక్సినేషన్**

భీమదేవరపల్లి ఆగస్టు 11(విజన్ ఆంధ్ర): కేజీబీవీ పాఠశాలలో 14--15 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 14 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలిపారు. బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం అర్హులైన బాలికలకు టీకా వేయించడంతో పాటు తల్లిదండ్రులు దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డా. రుబీనా, డా. రహమాన్, నర్సింగ్ అధికారులు కవిత, శౌర్య, సూపర్‌వైజర్ మోహన్, ఏఎన్ఎంలు లక్ష్మి, స్వరూప, కోమల, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.



# ఆగస్టు 31 వరకు కొత్త పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ

**- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు: కలెక్టర్ రాజర్షి షా వెల్లడి**



ఉట్నూర్, ఆగస్టు 11, (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పింఛన్ల కోసం ఈ రోజు నుంచి ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చేయూత పథకం కింద నూతన దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ నవీకరణ ప్రక్రియను ఐటిడిఏ పీఓ మంద మకరందుతో కలిసి ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్ల వద్ద దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైనవారు దరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఫొటో, బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్ జతచేయాల్సి ఉంటుందన్నారు. వితంతు పింఛన్ల కోసం గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని, చేనేత, గీత కార్మికుల దరఖాస్తులను ఎక్సైజ్, హ్యాండ్లూమ్ శాఖల సమన్వయంతో పరిశీలిస్తామన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి అర్హులకు పింఛన్ మంజూరు ప్రొసీడింగ్స్ అందజేస్తామని వివరించారు. దరఖాస్తు చేసుకోవడానికి సుమారు మూడు వారాల సమయం ఉన్నందున ప్రజలెవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని కోరారు. గిరిజన ప్రాంతాల్లో పెసా మొబిలైజర్లు, కోఆర్డినేటర్ల ద్వారా ఆదివాసీలు, ఇతరులకు దరఖాస్తు ప్రక్రియలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో రైసుల్లా, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య-శిబిరం ఉచిత మందుల పంపిణీ



మర్కుక్ ఆగస్టు 11,(విజన్ ఆంధ్ర ) : మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మంగళవారం రోజున బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ వారి సహకారంతో మెగా వైద్య శిబిరంను చేబర్తి గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 320 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు,బిపి,షుగర్,ఎక్స్-రే,ఇసిజి,కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,కళ్ళ జోళ్లను,టాబ్లెట్, సిరప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ర్యాకం యాదగిరి,ఉప సర్పంచ్ బొగ్గుల శ్రీకాంత్,బాల వికాస సంస్థ మేనేజర్ జంగ జయరాజ్, బాలవికాసా గ్రామ అధ్యక్షుడు బబ్బూరి రాములు గౌడ్,నాయకులు రాందాస్ గౌడ్‌లు మాట్లాడుతూ ఆశ్రయం హాండ్ ఆఫ్ హోప్ సంస్థ గ్రామాల్లోని పేద ప్రజలకు సేవలందించాలని లక్ష్యం తో ఉచిత వైద్య శిబిరం లను ఏర్పాటు చేస్తున్నామని,మానవ సేవయే మాధవ సేవ అనే విధంగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. ఆస్పత్రులకు వెళ్లే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు గ్రామంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామస్థులు వైద్య బృందాన్ని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మెడికల్ క్యాంపులో ఎక్సరే,ఈసీజీ,పంటి పరీక్షలు,కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బబ్బూరి అనిల్ కుమార్ గౌడ్,పోయిల లావణ్య ఆంజనేయులు,లింగని కనుకయ్య,పాలే శేఖర్,బొమ్మని శ్యాంసుందర్,బాల వికాస సంస్థ సిబ్బంది దుబ్బాసి రమేశ్,గ్రామ బాలవికాసా ఉపాధ్యక్షులు పోయిల రమేష్,ప్రధాన కార్యదర్శి,విద్యా కమిటీ అధ్యక్షులు చాట్లపల్లి కృష్ణ,పర్యావరణ కమిటీ అధ్యక్షుడు దాసరి సంజీవులు,మహిళా కమిటీ అధ్యక్షురాలు బబ్బూరి లలిత,రైతు కమిటీ అధ్యక్షుడు కొంతం యాదగిరి,వాటర్ కమిటీ అధ్యక్షుడు బూదిద నరేష్ గౌడ్,బాల వికాస కమిటీ సభ్యులు,అంగన్వాడీలు చాట్లపల్లి రాణి,కొత్త స్వప్న,ఆశ వర్కర్లు బబ్బూరి లత,ధనలక్ష్మి,గ్రామ యువత,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఒక్కసారిగా తనిఖీలు..

**- రికార్డులన్నీ జల్లెడ!**

**- ఎరువుల దుకాణాలపై మండల టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు**

**- రసీదు తీసుకునే కొనుగోలు చేయాలి**



మర్పల్లి, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : మండలంలో ఎరువుల దుకాణాలపై మండల టాస్క్‌ఫోర్స్ బృందం మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. మండల ఎంపీడీవో శాంతమ్మ, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్ తో కూడిన బృందం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసింది. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలు, లైసెన్సుల వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం రైతులకు ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయిస్తున్నారా లేదా అనే అంశంపై ఆరా తీశారు. ఎరువుల విక్రయాలు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా, రికార్డుల్లోని నిల్వలకు, వాస్తవ నిల్వలకు మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా అవసరమైన మేరకు నిల్వలు అందుబాటులో ఉంచాలని డీలర్లకు అధికారులు సూచించారు. అధిక ధరలకు విక్రయించడం, కృత్రిమ కొరత సృష్టించడం, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపట్టడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఎరువుల ధరలు, లభ్యతకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## "ఆగస్టు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి"

**కమిషనర్ మురళీకృష్ణ**



మందమర్రి, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్ మంజూరు కొరకై ఆగస్టు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో సమర్పించాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

**మరిపెడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో**

## ఉచిత వైద్య శిబిరాలు

**-250 మంది విద్యార్థులకు పరీక్షలు,మందుల పంపిణీ..**

**- వైద్యాధికారి రవి..**



మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఇటుకల గడ్డ తండ గ్రామపంచాయతీ, ఎంజేపీటీబీసీ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజీతో పాటు, కేజీబీవీ స్కూల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇటుకల గడ్డ తండ మరియు ఎంజేపీటీబీసీ కాలేజీ పరిధిలో 150 మందికి, అలాగే కేజీబీవీ స్కూల్లో 100 మంది విద్యార్థినులకు వైద్య బృందం సమగ్ర పరీక్షలు నిర్వహించింది. మొత్తం 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు,విద్యార్థినులు సీజనల్ వ్యాధుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని,కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం ద్వారా డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.

ఈ ఆరోగ్య శిబిరాల్లో డాక్టర్ స్వామి,డాక్టర్ కిరణ్, హెల్త్ సూపర్‌వైజర్ ఆచార్యులు,ఏఎన్ఎంలు శ్రీదేవి,నాగమణి మరియు ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని సేవలు అందించారు.

## మోడల్ స్కూల్ నిధుల వినియోగంపై విచారణ జరపాలి

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్**



చేవెళ్ల, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంక్షేమానికి కేటాయించిన ప్రభుత్వ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మండల విద్యాధికారికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.... పాఠశాలకు కేటాయించిన నిధులు నిబంధనల ప్రకారం ఖర్చు చేశారా లేదా అనే అంశాన్ని అధికారులు పరిశీలించాలని కోరారు. గత విద్యా సంవత్సరంలో మంజూరైన నిధులు, వాటి ఖర్చులు, బిల్లులు, వౌచర్లు, స్టాక్ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని అన్నారు. రికార్డుల్లో కొనుగోలు చేసినట్లు చూపిన వస్తువులు వాస్తవంగా అందుబాటులో ఉన్నాయా, వాటి నాణ్యత, చెల్లించిన మొత్తాలపై కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని సూచించారు. విద్యార్థుల కోసం కేటాయించిన ప్రతి రూపాయి వారి ప్రయోజనాలకే వినియోగించబడేలా అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన లేదా అవకతవకలు తేలితే బాధ్యులపై కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత బిల్లులు, రికార్డులను భద్రపరచాలని కోరారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని మహిపాల్ అన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి తక్షణమే విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, లోకేష్, శ్రీకాంత్, కార్తీక్, జేశ్వర్, అవినాష్, నాని, కార్తీక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి



బెల్లంపల్లి, ఆగస్టు 11 విజన్ ఆంధ్ర : ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని తాండూర్ మండల ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంచిర్యాల జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా కోరారు. మంగళవారం తాండూర్ ఐబీ ఫ్లైఓవర్ కింద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుతో ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రయాణికులను ఇంటి నుంచి గమ్యస్థానాలకు చేర్చే రవాణా విధానాలతో ఆటో కార్మికుల ఉపాధిపై ప్రభావం పడుతోందన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిర్వహించే సదస్సుకు ఆటో కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా, మండల నాయకులు, వివిధ ఆటో అడ్డాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

### నూతన కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులను సన్మానించిన.. మున్సిపల్ చైర్మన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి..

మరిపెడ,విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఇటీవలే నూతనంగా నియమితులైన మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్ ,పట్టణ అధ్యక్షులు పానుగోతు రాంలాల్ లను మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వారివెంట కౌన్సిలర్లు మెరుగు రాము, తిరుపతి, జాటోతు సురేష్, పానుగోతు రాములు, గుగులోత్ నీలా లచ్చిరాం, జియో రమేష్ కో ఆప్షన్ సభ్యులు గుండాగాని వెంకన్న, షేక్ అజీజ్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, గంధసిరి అంబరీష, మహ్మద్ అఫ్జర్ కుడితి నరసింహా రెడ్డి, పడిదం రాధిక, అలువాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి, బోడ రవి, చీనా నాయక్,సాయి,కరణ్ సింగ్, బంక ప్రమోద్,కారంపూడి ఉపేందర్,జానీ పాషా గుంటి రవి, గంధసిరి సోమన్న తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం డంపింగ్ యార్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- సిద్ధాపూర్ గ్రామంపై చెత్త భారం మోపొద్దు.**

**- కాలుష్య కోరల్లోకి సిద్ధాపూర్ గ్రామాన్ని నెట్టొద్దు.**

**- డంపింగ్ యార్డు జీవో 641/2026 ను వెంటనే రద్దు చేయాలి**

**- ప్రజల పోరాటం ఆగదు,మరింత ఉధృతం చేస్తాం.**

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**

**- సిద్ధాపూర్ డంపింగ్ యార్డుపై భగ్గుమన్న బీఆర్ఎస్.**

**- కొత్తూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా**




నందిగామ,కొత్తూర్:ఆగస్టు 11(విజన్ ఆంధ్ర); సిద్ధాపూర్ గ్రామంపై చెత్త భారం మోపి,కాలుష్యం కోరల్లోకి లగొద్దని, ప్రభుత్వం వెంటనే జీవో 641/2026 రద్దు చేసి,డంపింగ్ యార్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డు జీవో 641/2026 రద్దు చేయాలని వ్యతిరేకిస్తూ మంగళవారం కొత్తూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా, నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను కాలుష్య కోరల్లోకి నెట్టే విధంగా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటు ప్రతిపాదన వెలువడిన నాటి నుంచి సిద్ధాపూర్‌తో పాటు పరిసర గ్రామాలు,గిరిజన తండాల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఉపాధి,అభివృద్ధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం వారి ఆరోగ్యానికి ముప్పు కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని విమర్శించారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి వనరుల కల్పన కోసం భూములను వినియోగించే చర్యలు చేపడితే,ప్రస్తుత ప్రభుత్వం అదే ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దురదృష్టకరమన్నారు. చెత్తను భారీగా డంప్ చేయడం వల్ల భూగర్భజలాలు కలుషితం కావడంతో పాటు గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం,భవిష్యత్ తరాల సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని,సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు ఏర్పాటును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు.

లేని పక్షంలో జీవో నంబర్ 641ను రద్దు చేసే వరకు ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు,జేఏసీ నేతలు, బీఆర్ఎస్ నాయకులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## చేయూత పింఛన్ దరఖాస్తుల స్వీకరణ

**ఆగస్టు 31 వరకు దరఖాస్తుల స్వీకరణ.. అర్హులు సద్వినియోగం చేసుకోవాలి**



చారకొండ,ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకానికి సంబంధించి అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చారకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ..ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరు కోసం జారీ చేసిన దరఖాస్తు ఫారాన్ని అర్హులైన లబ్ధిదారులు పూర్తి చేసి, వేలిముద్ర లేదా సంతకం చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.

అయితే గతంలో చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు తదితరులు ఆగస్టు 31లోపు దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గణేష్ కోరారు. పింఛన్ దరఖాస్తులకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం చారకొండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## సింగరేణి ఇనుప సామాగ్రి స్వాధీనం

మందమర్రి,ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : సింగరేణి సంస్థకు చెందిన ఇనుప సామాగ్రి,తరలిస్తున్న వ్యాన్ ను మంగళవారం ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి స్వాధీనం చేసుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లికి చెందిన స్క్రాప్ వ్యాపారి ఎస్.కే. సలీం ఏపీ 15 టీవీ 4555 వ్యాన్లో తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న ఇనుప సామాగ్రి,వ్యాన్ మందమర్రి పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి హరీశ్ రావు ఆర్థిక సాయం

నంగునూరు మండలం ఆగస్టు 11 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శివాజీ నగర్ కు చెందిన గౌరబోయిన సంతోష్ తను ట్రాక్టర్తో పొలాన్ని దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. సంతోష్ ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. ఈ విషాద ఘటనతో సంతోష్ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.

ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సంతోష్ కుటుంబానికి అండగా నిలిచారు. తన తరఫున గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హరీశ్ రావు భరోసా ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. సంతోష్ కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి హరీశ్ రావుకు



కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము కూడా ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమాల్ షరీఫ్, కోనేటి సత్యం, రంగు రాజు గౌడ్, పరమాండ్ల మల్లేశం, జాజాల చందు, ఎల రాజేంద్ర, కాటం రాజేశ్, బాలచారి, ఇజారుద్దీన్, జనార్ధన్, ముంద్రాతి యాదగిరి, ఈశ్వరయ్య, బిక్షపతి, గౌరబోయిన మల్లేశం, యాదగిరి, ఐలయ్య, రాజయ్య, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయానికి స్థల కేటాయింపు

- బహూకరించిన రైతులు గ్రామ పెద్దలు ఎమ్మార్వో కి స్థలం కేటాయింపు పత్రం అందజేత
- పరిశీలించిన ఎమ్మార్వో శివప్రసాద్
- కేటాయించిన స్థలంలో కాకుండా గ్రామ శివారు దాటి వెళ్తే కలెక్టర్ కార్యాలయం ముట్టడించడానికైనా , ఆత్మహుతికైన సిద్ధం అంటున్న గ్రామస్తులు.

చిలిపిచేడ్ ఆగష్టు 11 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో మండల తాసిల్దార్ కార్యాలయం నిర్మించడానికి చిలిపిచేడు గ్రామ ప్రజలు, రైతులు వారి సొంత పట్టా భూమి నుండి కార్యాలయానికి సరిపడా భూమిని బహుకరించడానికి సిద్ధపడి స్థలాన్ని చదును చేయించారు. మంగళవారం నాడు మండల ఎమ్మార్వో శివప్రసాద్ కి స్థలం పరిశీలించి పరిగణలోకి తీసుకోవాల్సిందిగా వినతి పత్రం సమర్పించడంతో తాసిల్దార్ శివప్రసాద్ ఆర్ఐ శ్రీహరి వారి సిబ్బందితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పాటు చేసిన మండలాలలో అప్పట్లో అతి చిన్న మండలం గా చిలిపిచేడ్ మండలం అవతరించింది. 9 సంవత్సరాలుగా అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు నడపడం జరుగుతుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 25 లక్షల రూపాయలతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించడానికి శ్రీకారం చుట్టగా అందులో చిలిపిచేడ్ మండలం ఒకటిగా ఉంది. దానికి కావలసిన స్థలాన్ని అధికారులు పరిశీలిస్తుండగా మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలం లేనందున చిలిపిచేడ్, శీలంపల్లి గేటు వద్ద గల వివిధ రైతుల స్థలాలను ఇటీవల మండల తహసిల్దార్ బృందం పరిశీలించింది. దీంతో చిలిపిచేడ్ గ్రామ ప్రజలు ఐక్యమత్యంతో మండల కేంద్రంలోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని కార్యాలయానికి అనుకూలంగా ఉన్న వివిధ రైతుల స్థలాలను ఆయా రైతులతో వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆ స్థలాన్ని చదును చేపించారు. అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టుగా ఆ స్థలం పక్కన ఒక చిన్న బాయి ఉండడంతో అదేదో ఆ స్థలం అంతా బాయిబొందే అన్నట్లుగా కొందరు వ్యక్తులు వివిధ గ్రామాల ప్రజలకు,



అధికారులకు ఒక అపోహ ను కల్పించారు. దీంతో అధికారులు ఆలోచనలో పడడంతో గ్రామస్తులు ఏదేమైనా కానీ అవసరమైతే ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించిన స్థలంలో ఎటువంటి పరీక్ష చేయించి అయినా అక్కడే కార్యాలయం నిర్మించాలని లేదంటే ఈ ఐక్యమత్యాన్ని మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడానికైనా, యువకులు ఆత్మాహుతి చేసుకోవడానికి అయినా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎమ్మార్వో శివప్రసాద్ మాట్లాడుతూ స్థలాన్ని పరిశీలించడం వరకే తన బాధ్యత అని హౌసింగ్ డిపార్ట్మెంట్ వాళ్లు జిల్లాస్థాయి అధికారులు పూర్తిగా ఫైనల్ చేస్తారని చెప్పుకొచ్చారు.

## గీత కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కాంగ్రెస్‌కు గుణపాఠం!

- సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వరకు బస్సు చైతన్య యాత్ర
- పెన్షన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచాలి
- పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలి
- కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు కేటాయించాలి

అక్కన్నపేట, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): గీత కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు హెచ్చరించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 2న మహబూబాబాద్ జిల్లా మానుకోట నుంచి ప్రారంభమైన బస్సు చైతన్య యాత్ర ఆగస్టు 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా నిర్వహించే ముగింపు మహాసభతో ముగుస్తుందని తెలిపారు.

పెన్షన్ రూ.4 వేలకు పెంచాలి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గీత



కార్మికుల వృత్తి పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన గీత కార్మికులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల బారినపడే గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించాలని కోరారు.

ప్రతి జిల్లాలో నీరా ప్రాజెక్టులు

గీత కార్మికుల ఆర్థికాభివృద్ధికి ప్రతి జిల్లా, ప్రతి మండలంలో నీరా ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు

కనీసం 25 సంవత్సరాల పాటు తాటి చెట్లు ఎక్కి వృత్తి నుంచి రిటైర్ అయిన గీత కార్మికులకు పెన్షన్‌తో పాటు రూ.5 లక్షల ప్రత్యేక బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రను రాష్ట్ర పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కోరారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం

చైతన్య యాత్ర, మహాసభలను విజయవంతం చేయడానికి గీత కార్మిక సంఘం నాయకులు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. జనగాం, అంతకపేట, అక్కన్నపేట, చౌటపల్లి, కటుకూరు గ్రామాలకు చెందిన గీత కార్మికులు, పెద్దలను కలిసి ఈ నెల 15న సర్వాయిపేటలో జరిగే కార్యక్రమంలో, ఆగస్టు 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించే ముగింపు మహాసభలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కోహెడ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

# క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో స్కాన్ టు ప్రింట్ డిజిటల్ ప్రింటింగ్ సదుపాయం ప్రారంభం..



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండలంలోని చేపూర్ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు మరియు సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక స్కాన్ టు ప్రింట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సదుపాయాన్ని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా పూర్తి చేసిన పూర్వ విద్యార్థి పవన్ ఫౌండర్ స్కాన్ టు ప్రింట్ అభివృద్ధి చేశారు విద్యార్థులు తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి పిడిఎఫ్ వార్డ్ పవర్ ప్రింట్ లేదా ఇమేజ్ ఫైళ్లను అప్లోడ్ చేసి అవసరమైన ప్రింటు నెట్టింగులను ఎంపిక చేసుకుని యూపీఐ ద్వారా చెల్లింపు చేసి సులభంగా ప్రింటు పొందే విధంగా ఈ వ్యవస్థను రూపొందించారు.

కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ అల్జాపూర్ దేవేందర్ గారు మాట్లాడుతూ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి పవన్ తన ప్రతిభ సాంకేతిక ఆలోచనతో స్కాన్ టు ప్రింట్ వంటి వినూత్న సాంకేతిక పరిష్కారాన్ని అభివృద్ధి చేయడం ఎంతో సంతోషంగా ఉంది మన కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడం కళాశాల కు గర్వకారణం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ప్రోత్సహించేందుకు కళాశాల ఎల్లప్పుడు ముందుంటుంది అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కే శ్రీనివాస్ గారు మాట్లాడుతూ దీని ద్వారా విద్యార్థులకు ప్రింటింగ్ మరింత సులభంగా వేగంగా మరియు అధిక పద్ధతిలో అందుబాటులోకి వస్తుంది క్యూఆర్ స్కానింగ్ ఆన్లైన్ డాక్యుమెంట్ అప్లోడ్ యూపీఐ చెల్లింపు ఓటిపి వెరిఫికేషన్ వంటి సాంకేతిక సదుపాయాలతో ఈ వ్యవస్థను రూపొందించడం అభినందనీయం ముఖ్యంగా మన కళాశాల పూర్వ విద్యార్థి పవన్ ఈ ఆవిష్కరణ రూపొందించడం విద్యార్థులు ఎంతో స్ఫూర్తినిస్తుంది భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు స్టార్టప్ లు నూతన ఆవిష్కరణ వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీఅల్జాపూర్ దేవేందర్ గారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ గారు కళాశాల ఏవో శ్రీబీ నరేందర్ గారు కళాశాల పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ సుజిత్ గారు మెకానికల్ అండ్ కోఆర్డినేటర్ వేద ప్రకాష్ గారు టిపిఓ సునీల్ గారు సోషల్ మీడియా ఇన్చార్జి శ్రుతిన్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించిన రేణికుంట్ల ప్రవీణ్

బెల్లంపల్లి, ఆగస్టు 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాల ఆవరణలో మంగళవారం సుబ్రతో ముఖర్జీ ఫుట్ బాల్ కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. రెచని జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెల్లంపల్లి సీ,ఈ,ఓ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విషయం సీ,ఈ,ఓ జట్టు విజయం సాధించింది. అనంతరం విజేత జట్టుకు రేణికుంట్ల ప్రవీణ్ కప్ అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీ,ఈ,ఓ ప్రిన్సిపాల్ అకిడి విజయసాగర్, పిఈటిలు రాజశేఖర్, అల్లూరి వామన్, ఎస్, జీ, ఎఫ్ సెక్రటరీ యాకూబ్, ఎస్, జీ, ఎఫ్ అండర్-19 సెక్రటరీ బాబురావు, పిఈటి చాంద్‌పాషా, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామి, జనరల్ సెక్రటరీ దుర్గారాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోయూరు పిఎస్ రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**- పెండింగ్ కేసులను త్వరగా ముగించాలి..**

**- పారదర్శక సేవలతో ప్రజల విశ్వాసం పెంపొందించాలని పిలుపు**



భూపాలపల్లి, ఆగస్టు 11 విజన్ ఆంధ్ర : భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా కోయూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం 'వన మహోత్సవం' లో భాగంగా స్టేషన్ ఆవరణలో ఎస్పీ గారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ , కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ రికార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాద కేసులకు సంబంధించిన వాహనాల స్థితిగతులు, వాటి పరిష్కార పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లపై తీసుకుంటున్న చర్యలను సమీక్షిస్తూ, వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఆదేశించారు. రిసెప్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అందిన ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిష్పాక్షికంగా, పారదర్శకంగా సేవలు అందించాలని, తద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ పాదయాత్రను విజయవంతం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంటి సురేష్ కుమార్**

**-పాదయాత్రకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్**

కొడంగల్, ఆగస్టు 11(విజన్ ఆంధ్ర ):నేడు కోడంగల్ మండల కేంద్రంలో లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు, మంగళవారం కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం కోడంగల్ లో అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమయ్యే సిపిఐ పాదయాత్రకు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారం కోసం ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకు నిర్వహించే పాదయాత్రకు నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నూతన బస్టాండ్ కోసం శిఖం చెరువుల భూములను పూడ్చకండి...?

**- 129 సర్వేలోని అడవి ప్రాంతంలో నిర్మించి..! అభివృద్ధి కి తోడ్పడండి..!**

**- కాళేశ్వరం 9 వార్డ్ మెంబర్, స్థానికులు జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి ..!**



మహాదేవపూర్ ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని నూతన బస్టాండ్ నిర్మాణం కోసం సుమారు 3.96 కోట్ల నిధులు కేటాయించగా మొదట ఎస్టి కాలనీలోని 129 సర్వేనెంబర్ లోని హనుమాన్ ఆలయం ముందు నిర్మాణానికి మొదటి అడుగు వేశారు కానీ ఫారెస్ట్ అధికారులు అనుమతులు నిరాకరించడంతో కొందరు వ్యాపారవేత్తలు కలెక్టర్ మంత్రిని కలిసి నూతన బస్టాండ్ నిర్మాణాన్ని 141 సర్వేనెంబర్ చాకి కుంటలో నిర్మించాలని కోరగా చాక్కుంటను సర్వే చేసారు కొందరి ప్రాబల్యం కోసం కాకుండా కాళేశ్వరం అభివృద్ధి కోసం నూతన బస్టాండ్ నిర్మాణం మొదట నిర్ణయించిన స్థలం, హనుమాన్ ఆలయం ముందు ఉన్నా 129 సర్వేనెంబర్ ప్రభుత్వ స్థలంలో నిర్మిచాలని గురువారం రోజున కాళేశ్వరం స్థానికులు 9 వార్డ్ మెంబర్ సయ్యద్ ఇమ్రాన్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాళేశ్వరం గ్రామంలో నూతన బస్టాండ్ నిర్మాణం సర్వే నెంబర్ 129 లో జరపాలని కోరారు. ప్రతి పుష్కారానికి అటవీ ప్రాంతం లోని హనుమాన్ ఆలయం ముందు ఉన్న సర్వే నెంబర్ 129 లో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడే శాశ్వత బస్టాండ్ గా ఏర్పాటు చేయాలనీ కోరారు. ఇక్కడ గాని బస్టాండ్ ఏర్పాటు చేస్తే కాళేశ్వరం ని అనుకోని ఉన్న కొన్ని ఊరులకి మరియు కాళేశ్వరం లోని కొన్ని వార్డులకి కూడా న్యాయం జరుగుతుందని ఊరి విస్తీర్ణం కూడా పెరిగి అభివృద్ధి కనబడుతుందని అన్నారు. అటవీ ప్రాంతంలో బస్టాండ్ నిర్మాణం చేయాలనీ కాళేశ్వరం గ్రామంలో ని 500 పైగా జనాలు సంతకాలు పెట్టి తమ మద్దతుని తెలిపారు, ప్రత్యేకంగా 500 మంది ఉన్నప్పటికీ పరోక్షంగా ఇంకా చాలా మంది ఉన్నారని, అలాగే కాళేశ్వరం పాలకవర్గం లోని 12 మందిలో 9 మంది వార్డు సభ్యులు బస్టాండ్ నిర్మాణం అటవీ ప్రాంతం లోనే జరపాలని సంతకాలు కూడా పెట్టారని. అదే విధంగా చెరువులకు పూర్వ వైభవాన్ని తీసుకువస్తు, హైడ్రా మంచి నిర్ణయం తీసుకొని చెరువులని కాపాడటం మంచి పద్ధతి అని అన్నారు. కాళేశ్వరం గ్రామంలో ఉన్న 141 సర్వేనెంబర్ లోని సాకి కుంట సుమారు 15 ఎకరాల 36 గుంటలు చెరువు కబ్జా కు గురి కాకుండా చూడాలని దానికి పూర్వ వైభవన్ని తీసుకువచ్చి నిండు కుండల ఉండేలే చర్యలు తీసుకోవాలని కోరారు . అలాగే అక్కడ సాకి కుంట చెరువులో కింది భాగంలో కాళేశ్వరం యువకులు క్రీడలు ఆడేవారని వారికీ ఈరోజు క్రీడా స్థలం లేకుండా పోయిందని ఆ పూర్వ వైభవన్నీ మళ్ళీ తీసుకొని రావాలని కోరారు. ఇందులో కాళేశ్వరం స్థానికులు ఆడప సంతోష్, మబ్బు సాయికిరణ్, తోట చంద్ర శేఖర్ పలువురు ఉన్నారు.

# ఆసరా పెన్షన్లను సద్వినియోగ పరుచుకోవాలి

**- కాంగ్రెస్ నేత భీంరావు పాటిల్**



బోథ్. ఆగస్టు 11. (విజన్ ఆంధ్ర): ప్రజలకు సామాజిక భద్రతను కల్పించేందుకు ఆసరా పెన్షన్ లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని డీసీసీ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 2022 నుండి 2023 సంవత్సరం నుండి కొత్త అసరా పెన్షన్లు బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇవ్వకపోవడం వల్లనే తెలంగాణ వ్యాప్తంగా 14 లక్షల్లో పెన్షన్లు పెండింగ్లో ఉండడం వల్లనే పేద ప్రజలు పెన్షన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఎప్పటికప్పుడు పెన్షన్లు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని గత ప్రభుత్వాల తప్పిదాల వల్లనే పేదలకు ఆసరా పెన్షన్లు అందలేదన్నారు. దీని ద్వారా ఆర్థిక భారంతో పాటు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత,వితంతువులు, ఎంతగానో ఇబ్బందులు పడ్డారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప ఆలోచనతో ప్రతి పేద బిడ్డకి ఆసరా పెన్షన్లను ఇవ్వాలని పేద మరియు మధ్యతరగతి కుటుంబీకులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పై ఆర్థిక భారం ఉన్నప్పటికిని పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత కార్యాలయాల్లో, లేదా మీ సేవలో అర్హులైన పెన్షన్ దారులు తమ అర్హత పత్రాలు సమర్పించాలని కోరారు.

# నిరుపేద రైతులకు న్యాయం చేయండి



మర్కుక్ ఆగస్టు 11,(విజన్ ఆంధ్ర ): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో కొంతమంది రైతులకు ప్రభుత్వం కేటాయించిన వ్యవసాయ భూమిని ఇతర ప్రాంతాల నుండి తెలియని వ్యక్తులు వచ్చి ఆ భూమిని స్వాధీనం చేసుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సీనియర్ నాయకుడు అప్పాల మల్లేశం మాట్లాడుతూ తరతరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గ్రామ రైతులకు చెందిన దాదాపు 10 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తుల వల్ల వారికి అన్యాయం జరుగుతుందని,అధికారులు వారికి న్యాయం చేయాలని మర్కుక్ మండల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగిందని,వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# కాళేశ్వరం జడ్పీహెచ్ఎస్‌లో డీఈఓ తనిఖీ

మహాదేవపూర్, ఆగస్టు 11: (విజన్ ఆంధ్ర) : కాళేశ్వరం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, పీటీఏ సమావేశాల నిర్వహణ, గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 95 నుంచి 136కు పెరగడం పట్ల డీఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య పెరగడం పాఠశాలపై తల్లిదండ్రులు, స్థానిక ప్రజల్లో నమ్మకం పెరుగుతున్నదానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారికి మరింత నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొనికల రాజేందర్ పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి తదితర అంశాలను డీఈఓకు వివరించారు.

# బీజేపీ--మోదీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా సీపీఐ జనచైతన్య ప్రచార యాత్ర

**- నెల్లుట్ల నుంచి లింగాలంపూర్‌కు చేరుకున్న ప్రచార యాత్ర --- ఘన స్వాగతం**



లింగాల గణపురం, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జనగామ జిల్లా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య ప్రచార యాత్ర మంగళవారం నెల్లుట్ల నుంచి లింగాలంపూర్‌కు చేరుకుంది. నెల్లుట్ల వద్ద సీపీఐ లింగాల గణపురం మండల కార్యదర్శి రావుల సదానంద్ ప్రచార యాత్రకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ప్రచార రథసారథి, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్. రాజారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ--మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకే జనచైతన్య ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ సంపద, ప్రజల ఆస్తులను శతకోటీశ్వరులైన సంపన్నులకు దోచిపెట్టే విధానాలను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు కార్మికులు, కర్షకులు, పేద ప్రజలపై పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెంపు తీవ్ర భారంగా మారిందని అన్నారు. ప్రజలపై భారాలు మోపుతున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.

ప్రజల రక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం బీజేపీ--మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేయాల్సిన అవసరం ఉందని రాజారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తక్షణమే ప్రభుత్వ మార్పు రావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ జనచైతన్య ప్రచార యాత్రలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర నాయకురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా నాయకులు సఖీ, చొప్పరి సోమయ్య, మాచర్ల కుమార్, చీటూరి ఎల్లయ్య, దీకొండ ఆంజనేయులు, డి. రామచందర్, బండి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా సమస్యలపై అవగాహన కల్పిస్తూ ప్రచార యాత్రను కొనసాగించారు.

# ఏజెన్సీ చట్టాల అమలుకు ఆదివాసీ యువత ఉద్యమించాలి

**- జీవో--3, 1/70, PESA చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి**

**- ఈ నెల 24న ఎక్కల బ్రిడ్జి నుంచి ఐటీడీఏ ఏటూరునాగారం వరకు శాంతియుత ర్యాలీ**

**- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్**



మంగపేట ఆగస్టు 11 విజన్ ఆంధ్ర : ఏటూరునాగారం, : ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని, వాటిని పకడ్బందీగా అమలు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాల పరిరక్షణ కోసం ఆదివాసీ యువత పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు నల్లబోయిన లక్ష్మణరావు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. జీవో నెంబర్--3, 1/70 చట్టం, ఫీసా చట్టాలు సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాల పరిరక్షణ కోసం ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలు, రాస్తారోకోలలో భాగంగా తెలంగాణలోనూ శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదివాసీ నిరుద్యోగ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హక్కుల సాధన కోసం పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఆగస్టు 24న ఎక్కల బ్రిడ్జి నుంచి ఐటీడీఏ ఏటూరునాగారం వరకు భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించి, అనంతరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ నాయకులు పోదాం బాబు, ఆదివాసీ విద్యార్థి , సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, ప్రధాన కార్యదర్శి కోరునిబెల్లి గణేష్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులుష బాలకృష్ణ, ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు మడి సాయిబాబా, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దబ్బ గట్ల శ్రీకాంత్, సిద్దబోయిన కార్తీక్, గుండ్ల పాపారావు, కోరుమిల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గాదెపాక విష్ణుకుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభ

లింగాల గణపురం ఆగస్టు 11(విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గాదెపాక విష్ణుకుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో రైతులు పంట పొలాల వద్ద ఫారం ఫండ్ గుంతలు తీసుకోవాల్సిందని తెలియజేశారు. రైతులు తమ బావుల వద్ద లేదా పొలాల్లో నీటి నిల్వ కోసం 'ఫార్మ్ పాండ్స్' (వ్యవసాయ కుంటలు) నిర్మించుకోవడానికి ప్రభుత్వాలు ఎదీ+-=హాపీ-+ పథకం ద్వారా సబ్సిడీలు, ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వేసవిలో లేదా సాగునీరు అందనప్పుడు ఈ నీటిని పంటలకు ఉపయోగించుకోవచ్చు. అదేవిధంగా ఫారం ఫండ్ గుంతలలో అనేక లాభాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. చేపల పెంపకం మరియు గట్లపైన తీగజాతి కూరగాయల సాగు చెప్పట్టవచ్చు అని చెప్పడం జరిగింది. దరఖాస్తు చ చేసే వివరాలు గ్రామ పంచాయతీ కార్యదర్శిని, మరియు ఫీల్డ్ అసిస్టెంట్, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలి. కావలసిన పత్రాలు: రైతు ఆధార్ కార్డ్, భూమి పాస్ పుస్తకం, వివరాలు పంచాయతీ కార్యదర్శి ఇవ్వగలరు అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాంగిర్ కార్యదర్శి శ్రీనివాసచారి,రాజు శ్రీనివాస్,వార్డు సభ్యులు,ఫీ.రా., అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## సుల్తాన్‌పూర్‌లో గడ్డి, పిచ్చి మొక్కల నివారణకు పిచికారీ

**- గ్రామ సర్పంచ్ చంటి గీతారాణి రమేష్**

చౌటకూర్, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గడ్డి, పిచ్చి మొక్కల నివారణకు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలు, గడ్డితో దోమలు, కీటకాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

గ్రామంలోని పలు ప్రాంతాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను గుర్తించి వాటిపై మందును పిచికారీ చేశారు.పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. గ్రామ పరిశుభ్రత కేవలం పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ భాగస్వాములై చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ గ్రామ సర్పంచ్ చంటి గీతారాణి రమేష్, ఉపసర్పంచ్ మహేష్ యాదవ్, గ్రామ కార్యదర్శి పావని, గ్రామ పెద్దలు గంట కొండయ్య, నేత అశోక్ (మేషోక్) తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బంజారా సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సభావాత్ తిరుపతి నాయక్

రేవల్లి ఆగస్టు 11 ( విజన్ ఆంధ్ర ) బంజారా సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ లో వనపర్తి జిల్లా రేవల్లి మండలం కేశంపేట్ కొత్త తండా కు చెందిన సభావాత్ తిరుపతి నాయక్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రఘురాం రాథోడ్ . ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సేవ భావంతో నాయకత్వ లక్షణాలతో మరియు సామాజిక అభివృద్ధి పట్ల ఉన్న అంకిత భావని గుర్తించి నియమించిన సమస్త మరియు రాజ్యాంగ

నియమా నిబంధనలు పాటిస్తూ సేవా స్ఫూర్తికీ అనుగుణంగా తన బాధ్యతయుతంగా నైతిక విలువలతో సమాజా అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు అన్ని ఏర్పాటు చేయాలి

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు,**

**- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 11( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్ లో, ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సిందిగా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను తిలకించేందుకు వచ్చే అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే అతిథికి పోలీస్ గౌరవ వందనంతోపాటు, బందోబస్తుల ఏర్పాట్లను చూడాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. వేదిక, కుర్చీలు, బారికేడింగ్ సీటింగ్ వంటి ఏర్పాట్లు ఆర్ అండ్ బి శాఖ, వేదిక వద్దరంగురంగు పూలతో అలంకరణకు ఉద్యానవన శాఖ అధికారులు చూసుకోవాలన్నారు.

మైక్ సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఐఅండ్ పిఆర్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేసేందుకు అన్ని శాఖల అధికారుల వివరాలు సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలతి, కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకరించాలి

**- సాహెబ్ గూడ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి**

**- మానవత్వం చాటిన మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్**

**- జహంగీర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు**

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ పాఠశాలలకు దాతలు, ప్రతి ఒక్కరూ సహకరించాలని సాహెబ్ గూడ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని సాహెబ్ గూడ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్ తమ సొంత ఖర్చులతో పాఠశాలకు రంగులు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థనికి గ్రామానికి చెందిన జహంగీర్ సొంత డబ్బులతో పాఠశాలకు రంగులు వేయించడం గొప్ప విషయమన్నారు. చదువుకున్న పాఠశాల బాగుకోసం గ్రామ పెద్దలు ఇలాంటి సామాజిక తోడ్పాటు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రభుత్వ బడులకు సహకారం అందిస్తేనే, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతామని అన్నారు. ప్రభుత్వ బడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు గ్రామస్థులు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అనంతరం జహంగీర్ ను ఎంతో అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల కోరిక




మేరకు తాము చదువుకున్న బడికి తమ వంతుగా పాఠశాలకు రంగులు వేయించినట్లు తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని కోరారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. చిన్ననాటి నుండే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, వాటి సాధన కోసం కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించేందుకు సులువుగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల తరపున జహంగీర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ జ్యోతి, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యా, వైద్యంపై దృష్టి పెట్టాలి

**- అర్హులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి**

**- ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**

**- ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**

**- 20న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ధర్నాలు**

**- సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ**

**- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం**

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వం విద్యా, వైద్యంపై దృష్టి సారించాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కామ్రేడ్ పాషా,నరహరి స్మారక కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యా, వైద్యంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ వైద్య శాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ గణనీయమైన మార్పులు తీసుకురావాలని అన్నారు. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం మంచి పరిణామమే కానీ రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు పాటు14 రకాల నిత్యవసర సరుకులు కూడ



ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే సందర్భంగా ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇల్లు ఇవ్వాలని, కనీసం ఇంటి స్థలం లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలతో పాటీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామనీ హామీ ఇవ్వడం జరిగింది కానీ ఉద్యోగాలు వేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచిందన్నారు. యువతకు రుణాలు ఇవ్వడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం కావడం జరిగిందన్నారు. ముఖ్యంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 20న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో, 31న మండల, పట్టణ కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 10 న జరిగిన దేశ వ్యాప్తంగా జరిగిన జైల్ భరో కార్యక్రమంలో లక్షలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రామిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ ను అమలు చేయాలని కోరారు. లేనిచో ప్రజాగ్రహానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేల్, చంద్రమోహన్, డి.జగదీష్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.రాజు, సి.శోభన్, అలంపల్లి నర్సింహా, రావుల జంగయ్య, సిహెచ్.బుగ్గరాములు, సిహెచ్.జంగయ్య, డి.కిషన్, గోరెంకల నర్సింహా, జాజాల రుద్రకుమార్, కె.నర్సిరెడ్డి, పి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూర్‌లో ఘనంగా కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలు



చౌటకూర్, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కట్టమైసమ్మ దేవతకు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి అమ్మవారిని ప్రత్యేకంగా పూజించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రయ్య, సంఘం నాయకులు జోగయ్య, బాబు, వెంకటేశం, నర్సింలు, సోమయ్యతో పాటు రజక సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కట్టమైసమ్మ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంగన్వాడి సెంటర్లకు కుళ్లిన గుడ్లు



అనంతపురం ఆగస్టు 11, (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లలో ఉన్న పిల్లలు,గర్భిణీలకు మంచి పౌష్టికాహారం అందించాలనే దృఢ సంకల్పంతో గుత్తేదారులకు వందల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలు , ఆదేశాలు అమలు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జిల్లాలో ఉన్న అంగన్వాడీ సెంటర్లకు పౌష్టికాహారంలో భాగంగా కోడిగుడ్లు, చిక్కీలు, బాలామృతం, ఎండి ఖర్జూరం , పాలు, నూనె, అటుకులు, కందిపప్పు తదితర సరుకులు నాణ్యతతో కూడిన బలమైన పౌష్టికాహారాన్ని అందాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే కొందరు గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంతో కూడిన కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారని తెలుస్తోంది. అనంతపురం జిల్లాలోని రెండు మండలాల్లోని పదుల సంఖ్య అంగన్వాడి సెంటర్లకు చెడిపోయిన గుడ్లను సరఫరా చేశారని కొందరు అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తుం డడంతో ఆ గుడ్లను తినలేక బయట పడేస్తున్న దుస్థితి నెలకొనడం ఎంతవరకు సమంజసమని జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు మాత్రం ప్రతినెల కోట్లల్లో ప్రభుత్వం చెల్లిస్తున్నప్పటికీ కనీసం ప్రభుత్వం నియమించిన నిబంధనలు ఏమాత్రం పట్టించుకోని అధికారులు గుత్తేదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి నాసిరకం గుడ్లను సరఫరా చేస్తున్న ఏజెన్సీలను తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టి నాణ్యమైన సరుకులను అందించే దిశగా అధికారులు చొరవ చూపాలని లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఫిర్యాదు చేస్తామని ప్రజలు బాహాటంగా డిమాండ్ చేస్తున్నారు.

## కల్వకుర్తిలో 12న స్వాధీన వాహనాల భారీ బహిరంగ వేలం

- ఎక్సైజ్ CI వెంకటరెడ్డి ప్రకటన...
- ప్రజలు,బిడ్డర్లు పాల్గొనాలని పిలుపు..



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 11: కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా వివిధ అక్రమ మద్యం, గంజాయి కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 12 బుధవారం ఉదయం 11 గంటలకు కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ద్విచక్ర, నాలుగు చక్ర వాహనాలు వేలంలో ఉండనున్నాయని పేర్కొన్నారు.

"ఈ వేలంలో పాల్గొనదలచిన ప్రజలు, వ్యాపారులు మరియు బిడ్డర్లు తమ వెంట అవసరమైన ధ్రువపత్రాలు మరియు డిపాజిట్ మొత్తంతో నిర్ణీత సమయానికి హాజరు కావాలి. అర్హత కలిగిన అత్యధిక బిడ్ వేసిన వారికే వాహనాలు దక్కుతాయి" అని సీఐ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. గతంలో స్వాధీనం చేసిన వాహనాలు ఎక్కువ కాలం స్టేషన్లలో ఉండడం వల్ల శిథిలమయ్యే అవకాశం ఉందని, అందుకే ప్రభుత్వ నిబంధనల మేరకు వాటిని వేలం వేస్తున్నామని ఆయన వివరించారు. దీని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరనుందన్నారు.

ఆసక్తి గల వారు వేలం నిబంధనలు మరియు వాహనాల వివరాల కోసం కార్యాలయ పని వేళల్లో ఎక్సైజ్ స్టేషన్, కల్వకుర్తిని సంప్రదించాలని ఎక్సైజ్ జ× వెంకటరెడ్డి కోరారు.

### పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుతో

## చరిత్రకు ఘన నివాళి

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట రిపోర్టర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 11 మంగళవారం : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వీర యోధుడు పండుగ సాయన్న విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు మరియు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ... పండుగ సాయన్న తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన మహానాయకుడని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కులు, శ్రేయస్సు కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. లింగాల మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం ద్వారా ఆయన వీర చరిత్రను, పోరాట పటిమను భవిష్యత్ తరాలకు అందించే గొప్ప అవకాశం లభిస్తుందన్నారు. మహనీయుల ఆశయాలను సమాజంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వారి మార్గదర్శకంలో నియోజకవర్గ మరియు ప్రాంతీయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పండుగ సాయన్న చూపిన బాటలోనే పయనిస్తూ అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ముద్గల సాయినాథ్ కుటుంబానికి పరామర్శ

ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకులు మోహన్ రావు పటేల్

ముధోల్ :ఆగస్టు 11'విజన్ ఆంధ్ర : ముధోల్: విద్యుత్ షాక్‌తో ఇటీవలే మృతి చెందిన ముద్గల సాయినాథ్ కుటుంబాన్ని మంగళవారం ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకులు మోహన్ రావు పటేల్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకుని, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ . 10వేల ఆర్థిక సహాయం అందజేశారు.దీంతో ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని మోహన్ రావు పటేల్ తెలిపారు.



ఆయన వెంట ముధోల్ సర్పంచ్ ఎజాజోద్దీన్, మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్ ,బీజేపీ నాయకులు ధర్మపురి సుదర్శన్,పోతన్న తో పాటు క తదితరులున్నారు.

## గొర్రెలు, మేకల పెంపకం దార్ల సమస్యలను పరిష్కరించాలి

### గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర ) : గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడుతూ... గొర్రెలు, మేకల పెంపకం దారులు తరతరాలుగా వృత్తిని చేసుకుంటూ సమాజానికి బలమైన ఆహారాన్నిస్తూ వీరు మాత్రం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గొర్రెల కాపరులను గత 30 సంవత్సరాలుగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం చైతన్యం చేస్తూ వారి హక్కుల కోసం పోరాడుతూ ఫలితాలను సాధించిందన్నారు. "దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని



పునికి పుచ్చుకొని" భూస్వాములను, పెత్తందారులను, ఎదిరించి ఉ చితంగా మేపుకునే జీవోలను సాధించామని గుర్తు చేశారు. నాటి ఉ మ్మడి రాష్ట్రంలోనూ నేటి తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక ఉద్యమాలు నడుపుతుందన్నారు. జీవాలకు మందులు, పశువుల డాక్టర్లను, మేత భూములను, తుమ్మ చెట్లపై హక్కులను, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియో, మరియు సబ్సిడీ రుణాలు సాధించామన్నారు. ఇకముందు అనేక ఉద్యమాలు చేసి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ఈనెల ఆగస్టు 22, 23, 24 తేదీలలో మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు పగడాల యాదయ్య, చేతి వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు మేము అధికారంలో వస్తే వంద రోజులలోనే నగదు ప్రజలతో గొర్రెల్లా పంపిణీ చేస్తామని చెప్పింది కానీ, రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికే మొదలు పెట్టలేదని విమర్శించారు. వెంటనే నగదు బదిలీతో గరుడ పంపిణీ మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి అమీర్పేట మల్లేష్, అధ్యక్షులు శ్రీశైలం, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ నాయకులు రావుల జంగయ్య, రవీందర్, చర్లపటేల్ గూడ సర్పంచ్ గణేష్, రామకృష్ణ సంఘం సీనియర్ నాయకులు బండ రాములు, మల్లేష్, దొడ్డి కృష్ణ, పెంటయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త పొడిశెట్టి నారాయణస్వామి కన్నుమూత

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. నారాయణస్వామి గారితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న మంత్రి సీతక్క, చిన్ననాటి పాఠశాల రోజుల్లో ఆయన తనకు పాఠశాల యూనిఫారాలు కుట్టి ఇచ్చేవారని తెలిపారు. అంతేకాకుండా చిన్ననాటి నుంచే పిల్లలు పొదుపు నేర్చుకోవాలని ఆయన 'సుధాకర్ చిన్న పిల్లల పొదుపు పథకం' పేరుతో ఒక పథకాన్ని ప్రారంభించారని, తాను ఆ పథకానికి సభ్యురాలినని గుర్తు చేసుకున్నారు.

ఆయన 'అమేజింగ్ తెలంగాణ' ఎడిటర్ రమేష్ కుమార్ గారి తండ్రి కావడం గమనార్హం.

ఆయన మృతి వార్త తెలియగానే ములుగు ప్రాంత ప్రజలు, అభిమానులు, సామాజిక సేవా రంగానికి చెందిన పలువురు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.

సుదీర్ఘ సామాజిక సేవ

నారాయణస్వామి గారు ములుగు ప్రాంతంలో సుదీర్ఘకాలంగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలిచారు. నిరాడంబర జీవితం గడుపుతూ, తనకు చేతనైన రీతిలో సమాజానికి సేవ చేయడం ద్వారా స్థానిక ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆయన మరణం ములుగు ప్రాంతానికి తీరని లోటు అని పలువురు పేర్కొన్నారు.

నారాయణస్వామి గారు గొప్ప మానవతావాది. సమాజం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయనతో నాకు ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది. ఆయన మరణం వ్యక్తిగతంగా నాకు కూడా ఎంతో బాధ కలిగించింది" అని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.

కుటుంబ సభ్యులుఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల భిక్షపతి నారాయణస్వామి గారి కుమారులు సుధాకర్, ప్రభాకర్, రవీందర్, దిలీప్ కుమార్, రమేష్ కుమార్ తో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.

ములుగు ప్రాంతంలో సామాజిక సేవకే జీవితాన్ని అంకితం చేసిన పొడిశెట్టి నారాయణస్వామి గారి సేవలు, ఆయనతో తమకున్న అనుబంధాన్ని ప్రజలు చిరకాలం గుర్తు చేసుకుంటారని స్థానికులు అన్నారు.

# గ్రామ పంచాయతీలలో అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

## జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్

గద్వాల ఆగస్టు (11 విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1;00 గంట వరకు మాత్రమే విధులలో ఉంటున్నారని ఫిర్యాదులు వచ్చాయి. కావున విధి నిర్వహణ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం గద్వాల మండలంలోని ఈడిగోని పల్లి గ్రామ పంచాయతీని, ధరూర్ మండలంలోని ఎల్మలోని పల్లి గ్రామ పంచాయతీలను మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. తనిఖీ సమయంలో పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో అందుబాటులో లేనట్లు నిర్ధారించడం జరిగినది. ఈ విషయంపై గద్వాల, ధరూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శుల ముందస్తు అనుమతి తీసుకుని విధుల నుంచి వెళ్లారా అని వివరణ కోరగా, ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా విధులకు గైర్హాజరు అయినట్లు తెలియజేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం..

## కుటుంబంలో ఆందోళన



చారకొండ, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలానికి చెందిన వంగూరి ఆంజనేయులు (32) అదృశ్యమవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం..ఆంజనేయులు గత ఆదివారం ఉదయం చారకొండ నుంచి ఇబ్రహీంపట్నం వెళ్లే బస్సు ఎక్కారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌కు వెళ్లాల్సి ఉండగా,గమ్యస్థానానికి చేరుకోలేదు.అప్పటి నుంచి ఆయన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆంజనేయులకు మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.అదృశ్యమైన సమయంలో ఆయన తెలుపు రంగు చొక్కా, ఆకుపచ్చ రంగు లుంగీ,తలపై గ్రీల టవల్ ధరించి ఉన్నట్లు చెప్పారు. గత మూడు రోజులుగా కుటుంబ సభ్యులు హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలిస్తున్నారు.అదృశ్యంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లభించలేదు. ఆంజనేయుల ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: వంగూరి వెంకటయ్య – 6301389100

# ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: సిపిఐ

తెలకపల్లి, ఆగస్టు 11(విజన్ ఆంధ్ర) ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కేశవులు గౌడ్ అన్నారు,మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరు యాత్రలో భాగంగా గౌరెడ్డి పల్లి,కమ్మరెడ్డి పల్లి,లక్నారం , గోలగుండం,జంగమోనిపల్లి, బొప్పల్లి, ఆలేరు,తదితర గ్రామాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని విమర్శించారు, విదేశాల్లో ఉన్న నల్ల డబ్బు వెనక్కి తీసుకొస్తామని హామీ ఇచ్చి విఫలమైందని ఆరోపించారు,సెప్టెంబర్ 1న ఢిల్లీలో సిపిఐ నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు, రైతు సంఘం నాయకులు శంకర్



గౌడ్, పార్టీ మండల కార్యదర్శి రవీందర్, నాయకులు ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, బుగ్గస్వామి,తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యకరమైన ఆరోగ్యానికి దివ్య ఔషధం "గానుగ"

**- రిఫైన్డ్ ఆయిల్స్ కు స్వస్తి పలుకుదాం.. "గానుగ"ను కొని తెచ్చుకుందాం...!**

**- ప్రజల ఆరోగ్య రహస్యం తీసుకునే ఆహారంలోనేనా..!?**

**- గానుగ నూనె వాడకం పెరగాలి.. ఆయుర్ధాన్ని పెంచాలి..!**

తలకొండపల్లి , ఆగస్టు 11, ( విజన్ ఆంధ్ర ): ప్రస్తుత సమాజంలో రిఫైన్డ్ ఆయిల్స్ మాయాజాలం తాండవిస్తోంది. ఆకర్షణీయమైన, అందమైన ప్యాకెట్లు రిఫైన్డ్ ఆయిల్స్ డిజైన్ చేసి అమాయకమైన ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తమ వ్యాపార కార్యకలాపాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెదుతున్నాయి. వివిధ కంపెనీలు అందజేస్తున్న ప్రకటనలకు, ధరలకు బోల్తాపడి ప్రజలు రిఫైన్డ్ ఆయిల్స్ కొనుగోలుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల తరబడి రిఫైండ్ ఆయిల్ వినియోగించడం ద్వారా అనేక రకాల వ్యాధుల బారిన పడడమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులతో పాటు క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన రోగాలను కొని తెచ్చుకున్నట్లు అవుతుందని పలువురు వైద్యులు హెచ్చరిస్తున్నారు.

రిఫైన్డ్ ఆయిల్స్ తో అనర్థాలు ఎన్నో..!?

150 నుండి 200 కిలోల రేటున్న మూడు కిలోలకి పైగా పల్లీలు పట్టిస్తేనే కిలో పల్లి నూనె వస్తది... అలాంటిది 150 నుండి 200 రూపాయలకు కిలో రిఫైన్డ్ ఆయిల్ పల్లి నూనె ప్యాకెట్ ఎలా వస్తుందన్న విషయాన్ని కస్టమర్స్ ఎలా మర్చిపోతున్నారో అర్థం కావడం




లేదు. జనాలను పిచ్చోళ్లను చేయడానికి రిఫైండ్ ఆయిల్స్ కంపెనీలు పదరాని పాట్లు పడుతూ ప్రజలను ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా వివిధ రకాల రసాయనాలతో కృతిమంగా కల్తీ నూనెలను తయారుచేసి ప్రజలకు అంటగడుతున్నారు. వీటిని వినియోగించిన ప్రజలు పలు రకాల అనారోగ్యాల సమస్యల బారిన పడుతున్నారని, కానీ ఈ ఆయిల్స్ ఉపయోగించడం ద్వారానే జబ్బుల బారిన పడుతున్నామనే అసలు విషయాన్ని ప్రజల గ్రహించలేకపోతున్నారని పలువురు ఆయుర్వేద, హోమియోపతి, అల్లోపతి డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు.

ప్రజల ఆలోచన మారాలి.. గానుగ నూనెనే కొనాలి..!

ఆరోగ్యకరమైన సమాజం కోసం, ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలందరూ గానుగ నూనె బాట పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పర్యావరణవేత్తలు, ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మానవుడి జీవన మనుగడ ప్రకృతితో మమేకమై ఉందని, ప్రకృతి ప్రసాదించిన సహజ సిద్ధమైన పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నారు. గానుగ నూనె ప్రకృతితో అనుసంధానమై ఉందని, ఎలాంటి రసాయనాలు, కెమికల్స్ ఇతర పదార్థాలు కల్పకుండా తయారుచేసిన ఎద్దు గానుగ నూనెకు, కోల్డ్ ప్రెస్ గానుగ నూనెలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. గానుగ నూనెలకు ధర అధికమైనప్పటికీ, ఆరోగ్యం కన్నా అది అధికం కాదనే విషయాన్ని ప్రజలందరూ గుర్తించుకోవాలని సూచిస్తున్నారు.

పాత పద్ధతులకు పునాదులు వేద్దాం..!

సాంప్రదాయబద్ధంగా వస్తున్న కొన్ని మంచి పద్ధతులను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పెద్దలు, పూర్వీకులు గానుగ పట్టించిన నూనెలను వాడి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జీవించే వారని మన పెద్దలు గుర్తు చేస్తున్నారు. వ్యవసాయం చేయడానికి ఆవులను ఎద్దులను కూడా వినియోగించి వ్యవసాయం చేసేవారని, ఆవును పాలకు వినియోగించగా.. ఎద్దును గానుగ కోసం ఉపయోగించేవారని తెలియజేస్తున్నారు. ఎద్దు ద్వారా గానుగ పట్టించిన నూనెలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడి నాణ్యమైన, ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆయిల్స్ పట్టి ఉపయోగించేవారని, ఇవి ఎంతో శ్రేష్టమని గుర్తు చేస్తున్నారు. అందుకే నాటి ప్రజలు హార్ట్ ఎటాక్, బీపీలు, షుగర్లు లాంటి వ్యాధులే కాకుండా క్యాన్సర్ లాంటి వ్యాధుల పేర్లను కూడా కనీసం వినకపోయేవారని అంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ మనం తీసుకునే ఆహార పదార్థాలే మన దేహాన్ని డిసైడ్ చేస్తాయని, ఆయుష్షు ప్రమాణాల రేటును కూడా నిర్ణయిస్తాయని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.

# సీనియర్ న్యాయవాదిపై బెదిరింపులు, రూ.2.5 లక్షల వసూలు

**- నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని నాగర్ కర్నూల్ లాయర్ల ఆగ్రహం**

**- రెండు రోజులు విధులు బహిష్కరణ.**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర): జిల్లాకేంద్రంలోసుదీర్ఘకాలంగా న్యాయసేవలు అందిస్తున్న సీనియర్ న్యాయవాది మొల్గర వేణుగోపాల్ రావుపై ఓ క్లయింట్ దౌర్జన్యానికి దిగి, ప్రాణ బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గత 53 సంవత్సరాలుగా సీనియర్ అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్న వేణుగోపాల్ రావును, ఒక పార్టీషన్ (పంపకాల) కేసుకు సంబంధించిన క్లయింట్ తీవ్రంగా బెదిరించినట్లు వెలుగులోకివచ్చింది. పెట్రోల్ పోసిచంపేస్తాననిభయభ్రాంతులకు గురిచేసినసదరు నిందితుడు, న్యాయవాది వద్ద నుండి అక్రమంగా రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఎక్స్‌టార్షన్ (దోపిడీ) చేసి వసూలుచేశాడు. అంతటితో ఆగకుండా, ఈ నెల 17-08-2026 లోపు మరోరూ. 4,00,000(నాలుగు లక్షల రూపాయలు) చెల్లించకపోతే ఆయన కుటుంబ సభ్యులందరినీ ప్రాణాలతో తీసేస్తామని తీవ్రంగా హెచ్చరించాడు.

న్యాయవాదుల తీవ్ర ఆగ్రహం. ఈ ఘాతుకంపై జిల్లా న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో చట్టానికి బద్ధులై బాధితులకు న్యాయం అందించే 53 ఏళ్ల అనుభవం ఉన్న సీనియర్ న్యాయవాదికే రక్షణ లేకపోవడంపై తోటి లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తిధర్మాన్ని నిర్వహిస్తున్న లాయర్‌ను చంపుతానని బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు గుంజడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు.

ఈ సంఘటనలో బాధ్యుడైన నిందితుడిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలనినాగర్కర్నూల్ న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. బాధితుడైన సీనియర్ న్యాయవాదితో పాటు ఆయన కుటుంబానికి తక్షణమే పోలీస్ రక్షణ కల్పించాలని, లేని పక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# డాక్టర్ ప్రియాంక కు ఘనంగా నివాళులు అర్పించిన బిజిఆర్ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు

అయిజ ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం కేంద్రంలో బిజిఆర్. హై స్కూల్ నందు కరస్పాండెంట్, మేనేజింగ్ డైరెక్టర్ బాల వెంకట రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర రావు, విద్యార్థిని విద్యార్థులు తో కలిసి డాక్టర్ ప్రియాంక కు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు ట్లాడుతూ మాట్లాడుతూ విద్యా రంగం లో ఇప్పుడు ఇప్పుడు డాక్టర్ గా, ఇంజనీరింగ్ గా విద్యార్థులు నడిగడ్డ లో ముందుకు వస్తున్నారని ఇలాంటి సమయంలో డాక్టర్ ప్రియాంక మృతి చాల బాధాకరం, కారు తో గుద్ది ప్రియాంక మృతికి కారకులైన వారిని ఉరి తీయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ ప్రియాంక చిత్ర పటానికి విద్యార్థులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సర్పంచ్‌కు అవమానంపై బీఆర్ఎస్ ఆగ్రహం..

**- తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను నిలదీసిన సర్పంచులు**

కొల్లాపూర్ ఆగస్టు11 :(విజన్ ఆంధ్ర) : పెంట్లవెల్లి మండలం గోపులాపురం గ్రామ మహిళా సర్పంచ్ మేడిపల్లి సరితకు ప్రోటో కాల్ విషయంలో జరిగిన అవమానంపై పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ భాస్కర్‌ను నిలదీశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు రాజేష్, పెంట్లవెల్లి సర్పంచ్ మార్పుపాకుల చిట్టెమ్మ, గోపులాపురం సర్పంచ్ మేడిపల్లి సరిత మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ చట్టం తీసుకొచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత నియోజకవర్గంలోనే మహిళా సర్పంచ్‌కు ప్రోటోకాల్ పాటించకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

మహిళలు ప్రజాస్వామ్యంలో పరిపాలన అందించేందుకు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రత్యేక మహిళా బిల్లును తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమే.. మహిళా ప్రజాప్రతినిధులను గౌరవించడంలో విఫలమవుతోందని ఆరోపించారు.

ప్రజలచే ఎన్నికైన సర్పంచులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి , సామాన్య కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతే ప్రభుత్వ పథకాలను తమ ఇష్టానుసారంగా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులకు గౌరవం, ప్రోటోకాల్ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

మహిళా సర్పంచ్‌కు జరిగిన అవమానంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, నాయకులు సురేందర్ గౌడ్, మేడిపల్లి బుచ్చిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోపాల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిత్రునికి ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయులు, స్నేహితులు

అయిజ ఆగస్టు 11 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం సిందనూరు గ్రామంలోని 1998-99 జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థుల్లో బోయిలగూడెం నర్సన్నకు ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలవల్ల ఆపరేషన్ చేయించుకోవడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో తరగతి మిత్రులు పరామర్శించి రూ. 30,500/- అందజేసి ఆరోగ్యం బాగోగులు మంచిగా చూయించుకోవాలని సలహాలు ఇచ్చారు.



# "రెండో భద్రాచలం" శిరసనగండ్ల... చరిత్ర ఉంది కానీ సదుపాయాలు లేవు

**100 కోట్లతో పునరుద్ధరణ చేయాలని సీఎంకు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 11:

తెలంగాణలో భద్రాచలం తర్వాత అత్యంత ప్రసిద్ధి చెందిన రామక్షేత్రం నాగర్‌కర్నూల్ జిల్లా శిరసనగండ్ల. 14వ శతాబ్దం నాటి చరిత్ర, 56 ఎకరాల ఏకశిలా కొండపై వెలసిన ఈ ఆలయానికి "రెండో భద్రాచలం"గా పేరుంది. అయినా నేటికీ ప్రాథమిక సదుపాయాలకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి సంయుక్తంగా సీఎం రేవంత్ రెడ్డిని 100 కోట్ల రూపాయలతో ఆలయ పునరుద్ధరణ చేయాలని కోరారు.

**ఖమ్మం నుంచి వచ్చిన స్వామి... పోచమ్మను శాంతింపజేసిన కథ**

ఈ ఆలయం వెనుక 500 ఏళ్ల మహిమాన్విత గాథ ఉంది. పూర్వం ఇక్కడ పోచమ్మ అమ్మవారి స్థలం ఉండేది. నిత్యం దేరం రామయ్యజ్యోగారు పూజలు చేసేవారు. ఒకరోజు శ్రీరాముడు కలలో కనిపించి "ఖమ్మం జిల్లా పాల్వంచ గ్రామంలో కాకర చెట్టు కింద నేను, సీత, లక్ష్మణులు ఉన్నాం. మమ్మల్ని తీసుకొచ్చి ప్రతిష్ఠించండి" అని ఆదేశించారు.

గ్రామస్థులు నమ్మకంతో ఎడ్లబండ్లు కట్టుకొని ఖమ్మం వెళ్లారు. అక్కడ ఒక బ్రాహ్మణుడి ఇంటి వద్ద కాకర చెట్టు కింద తవ్వితే వనవాసానికి వెళ్తున్న సమయంలో చెక్కిన రాముడు, సీత, లక్ష్మణుల 3 విగ్రహాలు లభించాయి. వాటిని తెస్తుంటే ఇక్కడి పోచమ్మ అడ్డు తగిలింది. "నా స్థలంలో వీరిని ఎందుకు తెస్తున్నారు?" అని ప్రశ్నించింది. దీంతో లక్ష్మణుడికి కోపం వచ్చి బాణంతో పోచమ్మ ముక్కు కోశాడు. శాంతించిన శ్రీరాముడు పోచమ్మను, లక్ష్మణుడిని శాంతింపజేసి "ముందు నీకు నైవేద్యం పెట్టిన తర్వాతే నాకు పెట్టాలి. నీవు నైరుతిలో ముక్కిడి పోచమ్మగా ఉండు" అని అభయం ఇచ్చారు. అప్పటి నుంచి ముక్కు తెగిన పోచమ్మను ఇక్కడ ముక్కిడి పోచమ్మగా పూజిస్తున్నారు.

**విశిష్టతలు ఉన్నా... సదుపాయాలు లేవు**

పేరుకు "రెండో భద్రాచలం" అయినా శిరసనగండ్ల ఆలయానికి నేటికీ కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవు. 56 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఏకశిలా కొండపైకి భక్తులు చేరుకోవడానికి సరైన రహదారి లేదు. వర్షం పడితే మొత్తం దారి బురదమయం అవుతుంది. వృద్ధులు, చిన్నపిల్లలు కొండ ఎక్కాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి శ్రీరామనవమికి, వసంత ఉత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చినా వారికి తలదాచుకునేందుకు వసతి గృహాలు లేవు. రాత్రి పూట కొండ దిగువనే గుడారాలు వేసుకొని ఉండాల్సిన పరిస్థితి. ఆలయ ప్రాంగణంలో తాగునీటి సౌకర్యం కరువు. పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేక మహిళలు, చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల పార్కింగ్‌కు స్థలం లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు నిలపాల్సి వస్తోంది. ఆలయం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో భద్రతాపరంగా కూడా సమస్యలు ఉన్నాయి. నిత్యం అన్నదానం లేకపోవడంతో దూరం నుంచి వచ్చిన భక్తులు ఆకలితో ఉండాల్సి వస్తోంది. పెద్ద ఉత్సవాలప్పుడు కూడా తాత్కాలికంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రధాన గోపురం శిథిలావస్థలో ఉంది. రాత్రి సమయంలో సరైన లైటింగ్ లేకపోవడంతో భక్తులు చీకట్లోనే దర్శనానికి వెళ్లాల్సి వస్తోంది.

ఇన్ని విశిష్టతలు ఉన్నప్పటికీ, 14వ శతాబ్దం నాటి చరిత్ర, మీసం ఉన్న రాజరాముడు, సాంప్రదాయానికి ప్రతీకగా పక్కకు చూసే సీతమ్మ,16 రోజుల పాటు జరిగే వైభవోపేత ఉత్సవాలు ఉన్నా... ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ క్షేత్రం అభివృద్ధికి దూరమైంది.

**మీసం ఉన్న రాజరాముడు... పక్కకు చూసే సీతమ్మ**

ఈ ఆలయంలోని విగ్రహాలు ప్రత్యేకం. రాజవంశానికి చెందినవాడు కాబట్టి ఇక్కడి రాముడికి మీసం ఉండడం అరుదు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం భర్త ఎదురుగా చూడని సీతమ్మ... రాముడి దిక్కుగా పక్కకు చూస్తూ చెక్కబడింది. రాచకొండ పద్మనాయకుల కాలంలో 14వ శతాబ్దంలో ఈ ఆలయం నిర్మించినట్లు ఒక స్తంభంపై పురాతన లిపిలో శాసనం ఉంది.

చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి చైత్ర శుద్ధ అష్టమి వరకు వసంత ఉత్సవాలు, చైత్ర శుద్ధ అష్టమి నుంచి చైత్ర బహుళ పంచమి వరకు 16 రోజులు పాటు శ్రీరామనవమి వివాహ వేడుకలు తెలంగాణలోనే అత్యంత వైభవంగా ఇక్కడ జరుగుతాయి.

**100 కోట్లతో రెండో భద్రాచలంగా తీర్చిద్దాలి**

ఈ పరిస్థితులపై ప్రజాప్రతినిధులు స్పందించారు."ఇంత ప్రాచీనమైన, మహిమాన్వితమైన క్షేత్రం అభివృద్ధికి నోచుకోకపోవడం దురదృష్టకరం. భద్రాచలానికి దీటుగా 100 కోట్లతో గుడి పునరుద్ధరణ, కొండ చుట్టూ ప్రహరీ, రోడ్లు, వసతి గృహాలు, అన్నదాన సత్రం, పార్కింగ్, లైటింగ్ ఏర్పాటు చేయాలి" అని సీఎంను కోరారు.

**"భక్తుల ఆవేదన"**

"భద్రాచలానికి వెళ్లాలంటే 500 కి.మీ ప్రయాణం. శిరసనగండ్ల దగ్గరే ఉంది. కానీ ఇక్కడ సదుపాయాలు లేక రావడానికి భయపడుతున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని చుట్టూ గ్రామాల భక్తులు ప్రజలు కోరుతున్నారు..

**"మీకు తెలుసా?"**

ఇక్కడి రాముడి విగ్రహాలు అడవులకు వెళ్లే ముందు చెక్కినవి కాబట్టి "వనవాస రాముడు"గా కూడా భక్తులు పూజిస్తారు.